VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 18 నంచిక 331] విజయవాడ 8—3—1969 శనివారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల
ఉద్యమం నందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు
"విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40—00	....	రు. 55—00
6 నెలలకు	20—00	....	28—00
3 నెలలకు	11—00	....	14—00
నెలకు	3—75	....	5—00

1969—70 లో 52 లక్షల టన్నుల ఆహార పదార్థాల దిగుమతి

న్యూఢిల్లీ, మార్చి 7

1969 - '70 సంవత్సరంలో భారత ప్రభుత్వం 52 లక్షల టన్నుల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకుంటుందని శ్రీ నందకిషోర్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రధానితో అజయ్‌ముఖర్జీ, జ్యోతిబాసుల చర్చలు

ధర్మవీర ఉపసంహరణ సమస్యపై

న్యూఢిల్లీ, మార్చి 7

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసులు నేడు ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధితో చర్చలు జరిపారు. గవర్నర్ ధర్మవీరను వెనక్కు పిలిపించాలని, పశ్చిమ బెంగాల్‌కు ఇతోధిక ఆర్థిక సాయం చేయాలని కోరారు.

ప్రధాని ఇందిరాగాంధి, అందుకు సమాధానం చెబుతూ, ధర్మవీరను వెనక్కు పిలిపించే విషయం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని తెలియజేశారు.

పశ్చిమబెంగాల్ తమిళనాడు రాష్ట్రాలూ, సరిహద్దు రాష్ట్రాలూ కనుక కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఎక్కువచేయాలని అజయ్‌ముఖర్జీ, జ్యోతిబాసుల అభ్యర్థన విషయమై ప్రధాని ఏ సమాధానమూ చెప్పలేదు.

ప్రధానితో అజయ్ ముఖర్జీ, జ్యోతిబాసుల చర్చలు 50 నిమిషాలుపాటు కొనసాగాయి. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రిపదవి స్వీకరించిన తర్వాత అజయ్‌ముఖర్జీ ఢిల్లీ వచ్చి ప్రధానితో చర్చలు జరపడం ఇదే మొదటిసారి.

ధర్మవీర ఉపసంహరణ సమస్యపైనే ఉన్నదో ప్రధానిని అజయ్‌ముఖర్జీ ప్రభృతులు ప్రశ్నించారు.

ప్రభుత్వంతీవ్రంగా ఈసమస్యను పరిశీలిస్తున్నదని మాత్రమే ప్రధాని సమాధానం చెప్పారు.

ధర్మవీర స్థానంలో ఎవరిని నియమించాలి అనే విషయంపై ఏ పేర్లు కూడా చర్చలో రాలేదు.

అజయ్‌ముఖర్జీ ప్రభృతుల చర్చల్లో పశ్చిమ బెంగాల్ నాలుగో ప్రణాళిక విషయం కూడా వచ్చింది, రాష్ట్ర అవసరాలకు తగిన వనరులులేవని కాంక్షితులు. వరదల మొదలైన సమస్యలు రాష్ట్రాన్ని నిత్యమూ ఎదుర్కొంటున్నాయని వారు ప్రధానికి చెప్పారు.

తమ కోర్కెల విషయంపై చివరమైన నిర్ణయాన్ని వారు త్వరలో ప్రధానికి నమర్పిస్తారు. ఢిల్లీలో ఉండగా వివిధ సమస్యలపై ఆయా మంత్రులతో చర్చలు జరుపుతారు.

అజయ్‌ముఖర్జీతోపాటు అదే విమానంలో ఢిల్లీవచ్చిన గవర్నర్ ధర్మవీర అంతకు ముందు ప్రత్యేకంగా ప్రధానిని కలుసుకొని వీలైనంత త్వరలో తనను బెంగాల్ గవర్నర్ పదవి నుండి తొలగించవలసిందిగా కోరారు. గత అక్టోబరులో మొదటి సారిగా ధర్మవీర ఈ అభ్యర్థనను చేశారు.

కలకత్తా నగర సౌకర్యాలను అభివృద్ధి చేయ

(మిగతా 2 వ పేజీలో)

త్వరలో కొత్త గవర్నర్

శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7

పశ్చిమ బెంగాల్‌కు కొత్త గవర్నర్ పేరును కేంద్రం త్వరలో ప్రకటించనున్నదని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక్కడ చెప్పారు.

ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారని శ్రీ ముఖర్జీ నేడిక్కడ ఎత్తిచూపుతూ చెప్పారు.

శ్రీ ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుతోసహా ప్రధానితో నేడు చర్చించిన తదుపరి విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

కొత్త గవర్నర్ పేరును గురించి చర్చించలేదని ఫలానా పేరేమీ కొత్త గవర్నరును నియమించాలని తాను సూచించలేదని ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ అజయ్‌ముఖర్జీ చెప్పారు.

మార్చి 11 న రనడే హైద్రాబాద్ రాక

హైద్రాబాద్, మార్చి 6

గోవా స్వాతంత్ర్య యోధుడు మోహన్ రనడే యీ నెల 11 న బొంబాయి నుండి విమానంలో హైద్రాబాద్ చేరుకొంటారు.

ఈ విషయాన్ని అఖిల భారతీయ విద్యా పరిషత్ ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శి శ్రీ పి. విశ్వనాథ్ ఒక పత్రికా స్టేట్‌మెంట్ లో దేగంపేట విమానాశ్రయం వద్ద ఏర్పాట్లు చేయవలసిందిగా బొంబాయిలోని ప్రజలకు ప్రత్యేకంగా యువజనులకు విజ్ఞప్తి చేశారు.

మార్చి 11 న సాయంత్రం 5½ గంటలకు వివేక వర్ధని కాలేజీ గ్రౌండ్స్‌లో వీరోచిత సభ జరుగుతుంది.

మరాఠ్వాడా వారాలపాటు విశ్వవిద్యాలయ పరీక్షల పొడిగింపు

నిజామాబాద్, మార్చి 6

ఆంధ్రవిశ్వవిద్యాలయం కొన్ని సాంఘిక పరీక్షలను మూడువారాలపాటు పొడిగించడానికి నిర్ణయించింది.

తెలంగాణా ఆందోళనలో విద్యార్థుల సమ్మెవిరమణంగా పై నిర్ణయం గైకొనవలసి వచ్చింది.

స్థానికసిండికేట్ సభ్యులతో అడ్వైజరీ కమిటీ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య పరీక్షలను వాయిదా వేయడానికి నిశ్చయించారు.

24 వ తేదీనుండి ప్రారంభం కావలసి వున్న బి. యు సి. బి. ఏ. బి. యస్. సి బి. కాం; పరీక్షలు, ఏప్రిల్ 15 వ తేదీన ప్రారంభం కావలసి వున్న యం. బి. బి. యస్, పరీక్షలు మరో మూడు వారాలపాటు వాయిదా పడ్డాయి.

యం. ఏ; యం. యస్. సి. యం. కాం; మరియు యితర పోస్టు గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్ పరీక్షల విషయంలో విశ్వవిద్యాలయం యింకా ఏ నిర్ణయం తీసుకోలేదని రిజిస్ట్రారు శ్రీ యం. గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమస్య యింకా పరిశీలనలో వున్నట్లు ఆయన చెప్పారు.

ఏప్రిల్ 15 నుండి పబ్లిక్ పరీక్షలు

హైద్రాబాద్, మార్చి 6

సాధారణంగా ప్రతిసంవత్సరం ఈ నెలలో జరిగే హైద్. ఎస్. సి; ఎస్, ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 15 నుండి జరుగుతాయని రాష్ట్ర విద్యాశాఖాధికారులు ప్రకటించారు.

ఇటీవల జరిగిన ఆంధ్ర - తెలంగాణా ఆందోళనల సందర్భంగా ఒక నెలరోజుల పాటు విద్యాలయాలు మూతపడ్డ విషయం పాఠకులకు విదితమే.

ప్రత్యేక క్లాసులు తీసుకొని సిలబస్‌ను పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు ఆదేశాలివ్వబడ్డాయి.

అంధ్రప్రదేశ్ శాసన సభలో గందరగోళం

హైద్రాబాదు, మార్చి 7

రాష్ట్ర పరిస్థితులపై నేడు శాసనసభలో చర్చ సందర్భంగా శ్రీ మాలె వెంకట నారాయణ (కాం) మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్నపై కొన్ని అరోపణలు చేయడంతో సభలో దాదాపు 20 నిమిషాలు పాటు తీవ్ర గందరగోళం చెలరేగింది.

శ్రీ మాలె వెంకటనారాయణ ప్రసంగిస్తూ జనవరి 19 వ తేదీన శాసనసభలో ఒప్పందంపై సంతకం చేసిన పెద్దమనిషి తరువాతి విశాఖపట్నంలో ఒక ప్రకటన, నందిగామలో మరో ప్రకటన చేశారు. అని 19 వ తేదీ ఒప్పందానికి ముందు ఆ పెద్దమనిషి ప్రతిపక్ష నాయకుడి హోదా పోయిందేమోనని భయపడి ఒప్పందానికి భిన్నంగా యిష్టమొచ్చిన రీతుల్లో ప్రకటనలు చేశారు అని అనబడుతోంది. శ్రీ గౌతు లచ్చన్న లేని తనమీద కాంగ్రెసు సభ్యులు వ్యక్తిగత నేరారోపణలు చేస్తున్నారు గనుక తాను సమాధానమిచ్చుకోవాలని సభాధ్యక్ష స్థానంలో వున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్‌ను కోరారు.

ఒక సభ్యుడు ప్రసంగించే టప్పుడు మధ్యలో మరొక సభ్యుడులేచి మాట్లాడటాన్ని తాను అనుమతించ బోనని శ్రీ మాలె వెంకటనారాయణ ప్రసంగం పూర్తి అయిన అనంతరం చెప్పదలచుకున్నది చెప్పుకోవచ్చునని డిప్యూటి స్పీకర్ అనడంతో "అలాకాదు, యిప్పటికిప్పుడే వ్యక్తిగత సమాధానం యిచ్చుకోవలసిన అవసరమున్నదని" శ్రీ అప్పన్న అన్నారు.

అలా వీలులేదని తిరిగి స్పీకర్ అనడంతోనే ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు గోవింద రావు, టి. నాగిరెడ్డి, వావిలాలగోపాలకృష్ణయ్య పి. వి. కె. రావు తదితరులు లేచి యిప్పుడు అవకాశ మివ్వాలని పట్టు బట్టారు. ఈ గొడవలో సభలో ఎవరు ఏమి మాట్లాడుతున్నది గూడా వినవీలవని స్థితి ఏర్పడింది తీవ్రమైన గందరగోళం ఏర్పడేసరికి స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, సభాధ్యక్షస్థానాన్ని స్వీకరించి ప్రశాంత పరిస్థితిని కలగజేశారు.

కొంతసేపు ప్రతిపక్ష సభ్యులు వాదనను విన్నమీదట శ్రీ లచ్చన్నకు మాట్లాడటానికి అవకాశం యిచ్చారు. శ్రీ లచ్చన్న మాట్లాడుతూ తన ప్రతిపక్ష నాయకుని ఎదిరిపోతుందేమోనని తాను భయపడినట్లు కాంగ్రెస్ సభ్యులు శ్రీ మాలె వెంకటనారాయణ చిత్రించడం అ గౌరవనీయుడు ముఖ్యమంత్రి గారి దయాదాక్షిణ్యాలకు లక్ష్యపెడుతున్నారనే అభిప్రాయాన్ని ప్రతిపక్షానికి కలిగించే రీతిలో మాట్లాడటం తీవ్ర, అత్యంతకరమైనదని అన్నారు. ఈ దశలో శ్రీ మాలే వెంకట నారాయణలేచి. శ్రీ లచ్చన్న ప్రసంగానికి తన అభ్యంతరాన్ని తెలుపడంతో తిరిగి గందరగోళ స్థితి ఏర్పడింది.

సమయం అయిపోయింది కనుక సభ వాయిదా వేస్తున్నానని ఈ దశలో ప్రకటించారు. (వి. వి)

రాష్ట్రప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల నోటీసుకు సభలో అనుమతి నిరాకరణ

హైద్రాబాద్, మార్చి 7

రాష్ట్రాన్ని ఆర్థికంగాను, పారిశ్రామికంగాను అభివృద్ధి చేయుటలోను, తెలంగాణా రక్షణలను అమలు జరపడంలోను ప్రభుత్వం వైఫల్యం చెందిందని రాష్ట్ర మంత్రివర్గంపై నేటి శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీలు సంయుక్తంగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి అనుమతి లభించలేదు.

అవిశ్వాస తీర్మానానికి అనుమతి లభించేందుకు అనుకూలంగా డెమొక్రటిక్ ఫ్రంట్ (స్వతంత్ర, జనకాంగ్రెస్) సభ్యుల మద్దతు లభించలేదు.

జనసంఘ్, ఇండిపెండెంట్ సభ్యులు, ఎస్. ఎస్. సీలు విడివిడిగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాలకు కూడా అనుమతి లభించలేదు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలు తరపున సంయుక్తంగా శ్రీయుతులు స. హెచ్. రాజేశ్వరరావు, ఎన్, రాఘవరెడ్డి ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసును మొదటగా ఓటింగ్‌కు తీసుకోగా నోటీసుకు అనుకూలంగా 27 ఓట్లు లభించాయి. అనుమతి లభించడానికి 58 ఓట్లు అవసరం.

తదుపరి ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ బద్రి విశాల్‌పిట్టి, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, సి వి. కె. రావు, జనసంఘ సభ్యుడు శ్రీ వి. మాధవరావు, శ్రీ తరిమెల నాగిరెడ్డి (ఉగ్రవాది) విడివిడిగా ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసులను ఓటింగుకు తీసుకోగా వీగిపోయాయి.

అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రిపబ్లికన్, పబ్లిక్ సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీయుతులు బుచ్చి రాయుడు, లక్ష్మీరెడ్డి తదితరులు కోరారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలు సంయుక్తంగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంలో ఇలా వుంది;

"1. పరిశ్రమలు నెలకొల్పుట ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని సాధించుటలోను, శ్రామిక కర్షకుల ప్రయోజనాల దృష్ట్యా భూ సంస్కరణలు అమలుపరచి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచుటలోను, భూమి లేని వారికి భూమి పంపిణీ చేయుటలోను ప్రభుత్వం విఫలం చెందింది.

2. ప్రాంతీయ అసమానతలను తొలగించుటలో విఫలం చెందింది. తెలంగాణా రక్షణల అమలులో వారు (మంత్రులు) మోరంగా వైఫల్యం చెందారు.

3. ప్రజలను నిరుద్యోగంనుండి, అధిక ధరలనుండి, రిట్రెంచిమెంటు నుండి రక్షించుటలోను వారు విఫలం చెందారు. కార్మికుల, ఉద్యోగుల వేతనాలు, పని పరిస్థితులపై వారు దాడి చేస్తున్నారు. న్యాయసమ్మతమైన ట్రేడ్‌యూనియన్ పోరాటాలపై పోలీసు దమనకాండను ప్రయోగిస్తున్నారు.

4. సామాన్య ప్రజలనుండి పన్నులు గుంజే విధానాన్ని, పెట్టుబడిదారులు, భూస్వాముల దోపిడిని స్వేచ్ఛగా ప్రోత్సహించే విధానాన్ని అనుసరిస్తున్నారు.

5. వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగానికి వ్యతిరేకంగా భూస్వాముల ఘాతుక చర్యలకు సహాయపడే, కొమ్ముకాచే విధానాన్ని అనుసరిస్తున్నారు.

6. పోలీసు దమనకాండను అనుమతించడం, ప్రజాతంత్ర హక్కులను, పత్రికా స్వాతంత్ర్యాన్ని అణిచే విధానాన్ని వారు అనుసరిస్తూ, క్రమేపీ పోలీసు రాజ్యం వైపుకు పయనిస్తున్నారు.

కాబట్టి, యీ మంత్రి మండలిపై సభ అవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నది."

హైద్రాబాద్‌లో కంప్యూటర్ల తయారీ

న్యూఢిల్లీ, మార్చి 7

ఆంతెల మదింపుకు పనికివచ్చే ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు హైద్రాబాద్‌లో త్వరలో తయారు కానున్నాయి.

ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ హైద్రాబాద్ ప్రాంతి ఏటిని-తయారు చేస్తుంది.

రాజ్యసభకు సమర్పించిన కార్పొరేషన్ వార్షిక నివేదిక ఈ విషయాన్ని పేర్కొన్నది.

ఉపగ్రహాలు, ఇతర కమ్యూనికేషన్ పద్ధతులకు కావలసిన మైక్రోవేవ్‌కే పరికరాలను కూడా త్వరలో ఈ సంస్థ ఉత్పత్తి ప్రారంభించుతుంది.

1967 లో నిర్మించిన ఈఫ్యాక్టరీ1968లో 19.88 లక్షల రూపాయల పరికరాలను ఈ ఉత్పత్తి చేసింది. 1970-71 నాటికి ఈఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి శక్తిని చేరుకుంటుంది

1967-68 లో ఎలక్ట్రానిక్ కార్పొరేషన్‌కు రు. 25 లక్షల నష్టం వచ్చింది.

అగ్నిప్రమాదంలో రు.25 వేల ఆస్తినష్టం

నిజామాబాద్, మార్చి 6

నిజామాబాద్‌జిల్లా ముకపల్ గ్రామంలో 4 వ తేదీ రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 18 పనుపుల పాకలు, 3 ఇళ్ళు. 250 లారీల పనుగ్రాసము కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక గేదె, ఒక ఆవు మరణించాయి. అగ్నిమాపకదళం వారు మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో మొత్తం-25వేల ఆస్తి నష్టమైందని శ్రీదెంగన్న తెలియజేశారు. కామారెడ్డి తాలూకా లింగంపూర్ గ్రామంలో జరిగిన వేరొక అగ్నిప్రమాదంలో 2 ఇళ్ళు ధాన్యం తగులబడిపోయాయి.

బీహార్ మంత్రుల పదవీ స్వీకారం

పాట్నా, మార్చి 7

కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పడిన బీహార్ మిశ్రమ ప్రభుత్వంలోని 12 మంది మంత్రులు ఈ రోజు మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేశారు.

15 నిమిషాలపాటు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీకనుంగో మంత్రులందరి చేత సమష్టిగా ఒకేదఫాప్రమాణాలు చేయించారు.

ప్రమాణస్వీకారం చేసిన మంత్రుల్లో 8 మంది కాంగ్రెస్‌వారు. జనతా పార్టీ వారిద్దరు. జార్ఖండ్, షోషిత్ దళ్ పార్టీల తరపున చెరొకరుకూడా ఈ మంత్రివర్గంలో వున్నారు.

రాంఫల్ రాజాను మంత్రి వర్గంలో చేర్చుకొనటమా? లేదా? అనే విషయమై విభేదాలువచ్చి ఒక దఫా మంత్రుల ప్రమాణ స్వీకారాలు వాయిదా పడినాయి.

నేడు ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ మంత్రుల పేర్లు:- కేదర్‌పాండే, జావర్ హుస్సేన్, కమల్‌దేవ్, నారాయణ్‌సిన్హా దూమర్‌లాల్‌బైతా, మాంగేరిలాల్, నహదేవ్ మెహతా, మహమ్మద్ హుస్సేన్ అజాద్, రాంజైపాల్‌సింగ్.

జనతాపార్టీ - రాంఫల్‌రాజాశ్రీ కామాక్షి నారాయణ్‌సింగ్. డాక్టర్ వసంత్‌నారాయణ్ సింగ్. జార్ఖండ్ - శ్రీ ఎన్. ఇ. హోరో, షోషిత్‌దళ్ - జగదేవ్ ప్రసాద్

ముగ్గురు గైర్‌హాజరు

ఈరోజు ప్రమాణ స్వీకారాలు చేయవలసిన 15 మందిలో ముగ్గురు గైర్‌హాజరయ్యారు. వీరిలో ఇద్దరు కాంగ్రెస్‌వారు, మరొకరు జార్ఖండ్‌పార్టి వారు వున్నారు.

మరికొంతమంది మంత్రులు త్వరలో ప్రమాణస్వీకారం చేస్తారనీ, మంత్రివర్గ సభ్యుల సంఖ్య కనీసం 40 వుంటుందని ముఖ్యమంత్రి సర్దార్ హరిహరసింగ్ అన్నారు.

రాష్ట్ర గవర్నర్ ఈరోజు కటక్ వెళ్ళుతున్నదృష్ట్యా, ఆయన తిరిగి వచ్చిన తర్వాత, అంటే మార్చి 13 తర్వాత మిగిలిన మంత్రులు ప్రమాణస్వీకారం చేయవచ్చు.

ముఖా కుమ్ముళ్లాట

నేటి ప్రయాణ స్వీకారం కాబినెట్‌లో 10 మంది కాంగ్రెస్ సభ్యుల పేర్లను చేర్చిన పద్ధతికి అసంతృప్తి చెందిన బీహార్ శాసన సభలోని యువ కాంగ్రెస్ గ్రూపు నాయకుడు శ్రీ దరోగారాయ్ నేడు మంత్రిగా పదవీ ప్రయాణ స్వీకారం చేయడానికి రాలేదు.

నేడు నలుగురు కాంగ్రెస్ సభ్యులే ప్రమాణ స్వీకారం చేయవలసి వుందని, అయితే ప్రమాణ స్వీకారోత్సవానికి కొంతమందు గా తనకు తెలియకుండా సంఖ్య 10 కి పెంచబడిందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ మంత్రుల కోటాలో తన గ్రూపుకు 3 వ వంతు ప్రాతినిధ్యం ఇవ్వాలని, తన గ్రూపు సభ్యులను తనకో సంప్రదించి ఎంచుకోవాలనీ కాంగ్రెస్ అధ్యక్షుని ఎదుట ఢిల్లీలో ముఖ్యమంత్రితో తనకు అంగీకారం పొదిరించని శ్రీ రాయ్ చెప్పారు. ఈ వాగ్దానాన్ని ముఖ్యమంత్రి భగ్నం చేశారని చెప్పారు.

సుప్రీంకోర్టు నిర్ణయంపై రాష్ట్ర మంత్రివర్గం చర్చలు

హైద్రాబాద్, మార్చి 6

సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిజాను గురించి రాష్ట్ర మంత్రివర్గం నేటి మధ్యాహ్నం సమావేశమై చర్చించింది. అడ్వకేటు జనరల్ శ్రీ వి. రామచంద్రారెడ్డి సుప్రీంకోర్టులో జరిగిన వర్చాంశాలను మంత్రివర్గానికి విన్నవించారు.

సమావేశానంతరం మంత్రివర్గ నిర్ణయాలను సమాచారశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ పత్రికలకు విడుదల చేశారు. సుప్రీంకోర్టులో కేసును త్వరగా పూర్తిచేయించడానికి ప్రభుత్వం తొందర పడుతోంది. సుప్రీంకోర్టు అనుమతి పొందేలాగు మార్చి 10 వ తారీఖున కేసు విచారణకు నిర్ణయించింది.

అయితే కేంద్రప్రభుత్వం తరపున అఫిడవిట్లు సమర్పించేదాని కోసం ప్రభుత్వం ఒక వారం పొడిగించమని కోరగా సుప్రీంకోర్టు మార్చి 17 వ తేదీన విచారణను నిర్ణయించింది.

శ్రీ కుమార్ లలిత్ చెప్పినట్లుగా తెలంగాణాకు మిగులు నిధులు ఏవీలేవని శ్రీ లక్ష్మణ్ చెప్పారు. శ్రీ లలిత్ యింకా తన పనిలోవున్నారు. ఆయన నివేదిక పాలుగులేక బదు రోజులలో వస్తుందని ఆశిస్తున్నామని మంత్రి చెప్పారు.

విశాఖలో క్రేన్ ఫ్యాక్టరీ ప్రతిపాదన

శాసనసభలో పరిశ్రమలమంత్రి వెల్లడి

హైద్రాబాద్, మార్చి 7

డచ్ సాంకేతిక, ఆర్థిక సహాయంతో రు. 2 కోట్ల వ్యయంతో క్రేన్ యంత్రాల ఫ్యాక్టరీ విశాఖపట్నంలో నెలకొల్పాలని, ప్రతిపాదించబడిందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో చెప్పారు.

అయన ఒక ప్రశ్నకు జవాబిస్తూ, దళం షెడ్‌లు, కిణ-ఉత్పత్తి రెండింటికీ దహకరించే కేంద్రం, డిస్పెన్సరీ, పాఠశాల నిమిత్తం రెండు భవనాలు నిర్మించబడినాయని తెలిపారు. అయితే నిధుల మంజూరులేక కారణంగా వని నిలిచిపోయిందని. త్వరలో నిధులను విడుదల చేయవలసిందిగా కేంద్రాన్ని కోరామని శ్రీ గురుమూర్తి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

విశాఖపట్నంలోని ఒక ప్రాంతంలోని శిబిరంలో 355 ప్రశాశితులు కుటుంబాలు ప్రస్తుతం వున్నాయని, శిబిరం వెలుపలవున్న కుటుంబాల సంఖ్య తెలియదని చెప్పారు.

రామగుండంలో పారిశ్రామికవాటిక

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంలో జౌళి కర్మాగారానికి యంత్రాలు కొనుగోలు, పారిశ్రామికవాటిక నిర్మాణం. కేంద్రప్రభుత్వం నిధులు విడుదలచేయని కారణంగా నిలిచిపోయాయని శ్రీ గురుమూర్తి చెప్పారు.

బర్మానుంచి వచ్చే కాందిశీకుల ఉపాధి కొరకు ప్రభావంగా తలపెట్టబడిన ఈ కార్యక్రమం పురోగామి దశకు చేరింది. 1000 నివాసయోగ్యమైన క్వార్టర్లు. 8 మరమగ్గాల

జిల్లా అభివృద్ధి మండలులపై విమర్శలు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు. కార్యదర్శి, [illegible]డుతో మాత్రమే వున్న జిల్లా అభివృద్ధి మండలుల కార్యకలాపాలు ప్రజాప్రతినిధులమ ఎన్నుకొనబడిన జిల్లా పరిషత్ సభ్యులకు కూడా తెలియటం లేదని. అభివృద్ధి మండలుల పనితీరుకూడా అసంతృప్తికరంగావున్నదని నేటి శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు విమర్శించారు.

వికేంద్రీకరణ విధానంనుంచి అధికార కేంద్రీకరణ విధానం వైపుగా వెళుతున్నట్లు జిల్లా అభివృద్ధి మండలుల పనితీరుబట్టి గమనమవుతున్నదని సభ్యులు విమర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, జిల్లా అభివృద్ధిమండలులను విస్తరింప చేసేసమస్యే లేదన్నారు.

జిల్లాలో ఆర్థికాభివృద్ధికి సంబంధించి, జిల్లా అభివృద్ధి మండలుల నిర్దేశకలు ఈ ఏడాది మధ్యలో ప్రభుత్వానికి అందుతాయని, అందే బహుశ వచ్చే శాసనసభ సమావేశం నాటికి అందుతాయని ఆయన చెప్పారు.

వికేంద్రీకరణకుస్వస్తిచెప్పే సమస్యకూడా లేదని ఆయన అన్నారు.

జిల్లా అభివృద్ధి మండలుల కార్యకలాపాలను జిల్లా పరిషత్ సమావేశంలో చర్చించవచ్చని, జిల్లా అభివృద్ధిమండలిలోఉన్న జాతికార వంస్థ ఏమీ కాదని, జిల్లాపరిషత్‌కుసంబంధం లేనివిషయాలనుఘాతమేఈసంస్థసూచిస్తుందని ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలనే ఈ సంస్థ చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

జిల్లా అభివృద్ధి మండలులను రద్దు చేయాలని కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ జి. శివయ్య సూచించగా ముఖ్యమంత్రి తిరస్కరించారు.

జిల్లా అభివృద్ధి మండలుల పని విధానంలో మార్పు చేస్తారా అని కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, కె. గోవిందరావులు ప్రశ్నించగా ఆ మండలుల నివేదికలు అందిన అనంతరం పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి తెలిపారు.

జిల్లాపరిషత్ సంహాలను అభివృద్ధి మండలులు తీసుకొనాలని మండలుల కార్యకలాపాలను జిల్లా పరిషత్‌లకు పంపాలని కమ్యూనిస్టు పక్షసభ్యులు శ్రీ పూలసుబ్బయ్య అనుబంధ ప్రశ్నకు సమాధానంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

బూకక్ష్యలో అపోలో - 9

క్లిష్టమైన విన్యాసం

కమాండ్ నౌకనుండి చంద్రశకటం విడివడిన వైనం

హౌస్టన్, మార్చి 7

అపోలో-9 అంతరిక్ష నౌక యొక్క చంద్ర శకటం నేడు కమాండ్ నౌకనుండి వేరు చేయబడింది.

చంద్రునిపై కాలూనడానికి అవసరమైన ప్రయోగంలో అత్యంత క్లిష్టమైన, ప్రమాదకరమైన దశను ప్రారంభించడానికి చంద్ర శకటం వేరు చేయబడింది.

ఈ ప్రయోగం జయప్రదమైతే మానవుడు చంద్రునిపై కాలూనడానికి మార్గం సుగమం కాగలదని భావింపబడుతున్నది.

వైద్యుల నిరుద్యోగ నిర్మూలనకు కేరళ పథకం

త్రివేంద్రం, మార్చి 7

4 గురు లేక 5 గురు కలిగిన డాక్టర్ల బృందాలతో రాష్ట్రంలో 52 పోట్ల సమష్టి వైద్య కేంద్రాలను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి వి. వెల్లింగ్టన్ నేడు కేరళ శాసనసభలో చెప్పారు. డాక్టర్ల నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యిదో మార్గంకాగలదు. భవనాలు, మందులు, యితర సామగ్రి కొనడానికి కేంద్రప్రభుత్వం నుండి రాయి సహాయం కోరుతున్నామని ఆయన చెప్పారు.

కంపెనీ విరాళాల నిషేధం బిల్లు వచ్చేవారం తేవాలని లోక్‌సభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 7

ప్రస్తుతసమావేశంలోనే రాజకీయపార్టీలకు కంపెనీల విరాళాలపై నిషేధం విధించే బిల్లును ప్రభుత్వం తెస్తుందనే హామీను పొందటానికి వామపక్ష సభ్యులు ఈ రోజు లోక్‌సభలో తీవ్ర ప్రయత్నం చేసి విఫలమయారు.

వచ్చే వారానికి సవాకార్యక్రమాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రకటించగానే శ్రీ మధులిమాయే ఈ విషయం ప్రస్తావనకు తెచ్చారు.

కంపెనీల విరాళాలపై నిషేధం విధి చే బిల్లు ప్రతిపాదనను కార్యక్రమంలో చేర్చాలని మధులిమాయే ఒక సవరణ ప్రతిపాదించగా, కమ్యూనిస్టు, మార్క్సిస్టు, యస్. యస్. పి. సభ్యులు బలపరిచారు.

బడ్జెట్ సమావేశంలో కంపెనీ విరాళాల నిషేధం బిల్లు తెస్తానని ప్రభుత్వం గతంలో వాగ్దానం చేసిందని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ అన్నారు.

హిందీ వార్తా ప్రసారాల వేళల మార్పుకు తిరస్కృతి

— రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7

ఇటీవలమార్పుచేసిన అలిండియారేడియో వార్తా ప్రసారాల వేళలను మార్చాలని కేంద్రం అనుకోవడంలేదని రాజ్యసభలో సమాచార, ప్రసారశాఖ మంత్రి బి. కె. గుజ్రాల్ చెప్పారు.

డా॥ భాయిమహావీర, కె. చంద్రశేఖరన్ ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ ఈ విషయం చెప్పారు.

ఈ మార్పులు కొంతమందికి ఇబ్బంది కరమని తాను అంగీకరిస్తానని అయిత

కేరళ కాంగ్రెస్ వాదులచే శాసనసభ బహిష్కరణ

తిరువనంతపురం, మార్చి 7

కేరళ రాష్ట్ర శాసనసభలోని కాంగ్రెసు, తిరుగుబాటు కాంగ్రెసు శాసనసభ్యులు నేడు సభా కార్యక్రమాలను బహిష్కరించి వాకౌట్ చేశారు.

నిన్న తిరువనంతపురంలో కాంగ్రెస్ నాయకుల అరెస్టుపై వారు తీసుకొన్న వాయిదా తీర్మానంపై మార్క్సిస్టు మంత్రి కె. ఆర్ గౌరి అభ్యంతరకర, గర్హిష్టివై ఖరి ప్రదర్శించిందని ఆరోపిస్తూ విరసనగా వాకౌట్ చేశారు.

వాకౌట్‌ముందు ప్రతిపక్ష పార్టీల నాయకులు కె. కరుణాకరన్, కె. యం. జార్జి మాట్లాడుతూ ఐక్యసంఘటన ప్రభుత్వం పౌరహక్కులను అణచివేయడాన్ని కేరళలోని ప్రజాతంత్ర భావాలుగల ప్రజలు సహించరని అన్నారు.

ప్రతిపక్షసభ్యులు, మార్క్సిస్టు సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. పాయింట్ ఆఫ్ ఆర్డర్లు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.

ఉద్రేకపరక శాసనసభా నిబంధనలను పాటించవలసిందిగా స్పీకర్ అనేకసార్లు విజ్ఞప్తిచేశారు.

రెవిన్యూమంత్రి శ్రీమతి గౌరి ఒక ప్రకటన యిస్తూ వివరించినమీదట స్పీకర్ వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

సభలో ముఖ్యమంత్రి లేరు.

వాయిదా తీర్మానానికి శ్రీమతి గౌరి అభ్యంతరం చెబుతూ పురాకరండమ్ మైదానంలో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన జరుగుతున్నది. కాబట్టి అక్కడ "విద్రోహదిన" సందర్భంగా బహిరంగసభ పెట్టగూడదని కార్పొరేషన్ కాంగ్రెసుకు అనుమతి యివ్వలేదని తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ విద్రోహదినం అంటూన్న విషయం పాఠకులు ఎరిగినదే

బహిరంగ సభలు పెట్టుకోవడానికి కాంగ్రెస్, ఐక్యసంఘటన రెండూ అనుమతి యివ్వవలసిందిగా కోరాయి.

మరోచోట యెక్కడైనా బహిరంగసభలు పెట్టుకోమని పోలీసులు విజ్ఞప్తి చేసినా మైదాన్‌లోనే బహిరంగ సభలు పెట్టుకొంటామని కాంగ్రెస్ వారు పట్టుబట్టగా కలెక్టర్ సభలపై నిషేధాజ్ఞలు పెట్టారనీ, పట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం తగ్య తీసుకొంటుందని శాసనాలు అమలు పరచడం ప్రభుత్వ విధి అని గౌరి అన్నారు.

తమిళనాడు అసెంబ్లీలో వాకౌట్

మద్రాసు, మార్చి 7

తమిళనాడు శాసనసభనుంచి కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

సభలో ప్రతిపక్ష నాయకుని ప్రతిపత్తిపై రవాణా మంత్రి శ్రీ ఎస్. ఐ. ఏ. ఏ అదితనార్ ఇచ్చిన తప్పుడు సమాచారంపై ఆయన విచారం వ్యక్తపరిచినందుకు విరసనగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

నిబంధన 81 కింద కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఏ. జి. కుదుతిరామన్ వ్యక్తిగత వివరణ కోరుతూ. ఏఅసెంబ్లీనిబంధనలలోను ప్రతిపక్ష నాయకుడి గుర్తింపు లేదని మంత్రి గత బుధవారంనాడు పేర్కొన్నారన్నారు. కాని తరువాత మంత్రి అభిప్రాయాన్ని మార్చుకున్నారని, కాని ఆయనచేసిన తప్పు ప్రసంగంపై విచారం వ్యక్తపరిచి క్షమాపణలు కోరి వుండవల్సిందన్నారు.

తప్పుడుసమాచారంఇచ్చిన అనేకసందర్భాలలో కిరిశే అన్నాడుర్రై విచారం వ్యక్తపరిచారన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. ఎ. మతై జగన్ సావధాన తీర్మానంద్వారా జోక్యం కల్పించుకుంటూ, దర్యాప్తుగానిన విషయంపై తిరిగి చర్చను ప్రస్తావించడానికి ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని, శాసనసభ ప్రతిష్టకు ఏ విధమైన భంగం కలుగలేదు కాబట్టి ఇందులో క్షమాపణలు కోరవలసిన అగత్యం లేదని ప్రతి చిన్న విషయానికి కాంగ్రెసు ఆందోళన రంగా కయ్యానికి కాలుదువ్వుతున్నదని విమర్శించారు.

మైసూరు శాసనసభలో కలకలం

బెంగుళూరు, మార్చి 6

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్యను పరిశీలించుటకు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సమావేశం జరుగనున్న దృష్ట్యా, మహాజన్ కమిటి నివేదికపై ప్రభుత్వ అభిప్రాయాలను తెలుపవలసిందిగా మహారాష్ట్ర ఏకీకరణసమితి సభ్యుడువేసిన ప్రశ్నపై మైసూరు శాసనసభలో కొద్దికలకలం బయలుదేరింది.

సభాపతి పదేపదేచేసినవిజ్ఞప్తులను పాటించకుండా మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు నలుగురు. మరికొంతమంది ప్రతిపక్షసభ్యులు కేకలువేశారు. సభలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయటానికి అవకాశమివ్వనప్పుడు, తాము సభలోకూర్చోవటం నిష్ప్రయోజనమని ఏకీకరణ సమితి నాయకుడు అర్థంతరం తెలియజేశారు, మరి యిరువురి సభ్యులతో సహా వారంతా శివాజీ మహారాజ్‌కి జైకొట్టుతూ నినాదాలుచేస్తూ బయటికివెళ్ళారు. శ్రీ మండిహాలి లేచి మాట్లాడుచుండగా, ఆ విషయాలను రికార్డు చేయవలదని సభాపతి ప్రకటించారు. తరువాత ఆ సభ్యుడు కూడా బయటికి వెళ్ళాడు. అరగంటసేపు జరిగిన తల్లోలం సభ్యుల నిష్క్రమణతో తల్లబడింది.

కేంద్ర రాష్ట్రాలమధ్య అధికార పునర్విభజన

గవర్నర్ ప్రసంగం

కలకత్తా, మార్చి 7

నూతన రాజకీయ, ఆర్థిక, సాంఘిక, పరిస్థితుల దృష్ట్యా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజలకు హెచ్చు మేలు జరగాలన్నా, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్యఇప్పటి కంటే వాస్తవ ప్రాతిపదికమీద, క్రమబద్ధంగా, అధికార విభజన జరగాలని బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం ధృఢంగా అభిప్రాయపడుతున్నది. ఈ విషయాన్ని గవర్నర్ ధర్మవీర నిన్న రాష్ట్ర ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యతలు మెండుగానూ, ఆర్థిక వనరులు అత్యల్పంగానూ వున్నాయని, ప్రధాన ఆర్థికవనరు నిన్నింటిని కేంద్రం తన చేతిక్రింద పెట్టుకొని కూర్చుంటున్నదని అన్నారు.

ప్రజలకు దూరంగా వుండే ప్రభుత్వం చేతిలో ప్రధాన ఆర్థిక వనరులు, రాజ్యాంగపరమైన విశేషాధికారాలు వుండటానికి వీలు లేదని ఐక్యసంఘటన ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార పునర్విభజన జరగటానికి రాష్ట్ర ప్రభుత్వం చేయగల కృషి అంతా చేస్తుందని అన్నారు.

అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిన సంగతిని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

రు. 350 కోట్ల వ్యయంతో ప్రణాళికా సంఘం రాష్ట్రానికి రూపొందించిన నల్గవ ప్రణాళిక ఎందుకూ చాలనిదిగా వుందని అన్నారు.

రాష్ట్రంలోని-అలాగే దేశం మొత్తంమీద పారిశ్రామిక సంబంధాలు విషమించటానికి గత 20 ఏండ్లుగా కేంద్రం అవలంబించుతున్న ఆర్థిక, ద్రవ్య విధానాలే కారణమని పేర్కొన్నారు.

1966 లో 337 ఫ్యాక్టరీల్లో లే ఆఫ్‌లవల్ల 1,21,162 మందికి రాష్ట్రంలో ఉపాధులు పోగా 220 సంస్థల్లో 3,779 మంది రిట్రెంచి చేయబడినారు. 37 యూనిట్లు మూతబడి 2,560 మంది వీధుల పాలయ్యారు.

1967 లో పరిస్థితికూడా దాదాపు యిలానే వుందని అన్నారు.

ప్రధానితో బెంగాల్ నాయకుల చర్చలు

[1వ పేజీ తరువాయి]

వలసిన విషయంపై దర్యాప్తు జరపడానికి కమిషన్ ను నియమించాలని కన్న రాజ్యసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేయగా యిద్దరు కాంగ్రెసు సభ్యులు మరియు శ్రీ యం. ఎస్. కౌల్ (నామినేటెడ్) వ్యతిరేకించారు.

సుదీర్ఘ చర్చలలో 7 గురు సభ్యులు పాల్గొన్నారు. మిగతా చర్చ సోమవారం నాడు కొనసాగుతుంది.

ప్రభుత్వం ఆరోపణలపై దర్యాప్తు కొనసాగించాలి. సభను ఒక దర్యాప్తేదికగా వుంచరాదు. దర్యాప్తుజరపడానికి స్థాయిసంఘం ఏర్పాటు కావాలని శ్రీ కౌల్ ఉద్రేకంగా మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ ముఖర్జీ ప్రసంగం తనకుఆశ్చర్యం కల్గించినట్లు మహారాష్ట్రా కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా చెప్పారు. దర్యాప్తులో జాప్యం జరిగితే బిర్లాలు తమపై వచ్చిన ఆరోపణల నాణ్యతాధారాలను త్రుంచి వేస్తారని, కాబట్టి విచారణలో జాప్యం చేయరాదని శ్రీ ధారియా చెప్పారు.

బిర్లా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, దానికి విదర్భనం దేశీయాంగ మంత్రి కుమారుడునికి బిర్లా కంపెనీలో ఏజెన్సీ వుందని ఎ. పి. ఛటర్జీ ఆరోపించారు. ఇంకో బిర్లా కంపెనీలో శ్రీముఖర్జీకి వాటావుందని ఆయన అన్నారు.

కమిషన్ నిర్ణయంలో జాప్యంకంటే ప్రభుత్వమే న్యాయ విచారణ జరిపించాలని శ్రీ పాండే అభిప్రాయపడ్డారు.

శ్రీ మోహన్ ధారియా విమర్శ

"పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి వుంటాను. అయితే కమిషన్‌ను వేయడంలో జాప్యంవల్ల బిర్లాలకు మంచి అవకాశాన్ని కల్పించడమే అవుతుంది. దేశంలో ప్రజాస్వామ్యం చావకుండా వుండాలంటేగుత్తపెట్టుబడిదారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించడం తప్ప మార్గాంతరం లేదని" శ్రీ ధారియా దాదాపు చెప్పారు.

రాజకీయ పక్షాలతో సంబంధాలను విరంతుక పద్ధతులను బిర్లాలు ఎలా చేపట్టాలో కమిషన్ దర్యాప్తులో తేలుతుందని శ్రీ ధారియా అభిప్రాయ పడ్డారు. దర్యాప్తు కమిషన్ న్యాయమూర్తులను, హైకోర్టుజస్టిస్‌లు ప్రీంకోర్టుల నుండి నియమించాలి. ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు పనికిరారని ఆయన చెప్పారు.

రహస్య భోజనంలో నియమింపబడిన స్పెషల్ కమిషనర్‌కు అధికారాలు లేని వాడగుటచే దర్యాప్తు జయప్రదంకాదని ఆయన చెప్పారు.

విజిలెన్స్ కమిషనర్‌నైనా నియమించింది. పబ్లిక్ ఆర్థిక సంస్థలు బిర్లాలు ప్రేమను చూపడంలేదని. అనడం సరి! ఈ విషయంపై దర్యాప్తు జరుగుతుండగా సమాధానంరాక ముందే శ్రీ దేశాయ్ అలా పేర్కొనడం సమంజసం కాదన్నారు. శ్రీ ధారియా, శ్రీ బి. పి. సిన్హా శ్రీధారియాతో ఏకీభవించారు.

చిన్న చిన్న ఉద్యోగులపై కేసులుదుడ్డిన ప్రభుత్వం బడా వ్యాపారస్తులను పట్టుకోవడంలో విఫలం కావడంలోని ఆంతర్యమేమిటోతెలుసుకోమని సభ్యులను శ్రీధారియా కోరారు.

నిజమైన దోషులను శిక్షించాలని కోరుతున్నాం. బిర్లాలంటే మాకు ద్వేషంలేదని శ్రీ ధారియా చెప్పారు.

దేశంలో 30 లక్షల నిరుద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 7

దేశంలో గత సంవత్సరం నాట్టికి వివిధ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగులు 30 లక్షల మంది వున్నారు.

వీరిలో 17 లక్షల మంది మెట్రిక్‌లోపు చదువుకున్నవారు, నిరక్షరాస్యులు వున్నారు. 8 లక్షల మంది మెట్రిక్ చదివిన వారున్నారు 3 లక్షల 24వేల మంది అండర్ గ్రాడ్యుయేట్లు వున్నారు.

దేశంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిష్టర్ చేసుకున్న పట్టభద్రులు 1,75,300 మంది వీరిలో 11 వేల మంది ఇంజనీరింగ్ చదువుకున్నారు. వెయ్యిమంది వైద్యశాస్త్రం అభ్యసించిన వారున్నారు.

నలోవుందని హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

గవర్నర్‌ను ముందుగానే వెనక్కిపిలిపించినందుకు ప్రభుత్వాన్ని వామపక్ష ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. వారి విమర్శను శ్రీ చావన్ ప్రస్తావిస్తూ వివాదాన్ని కోపంతో తీవ్రతరం చేయవలదని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. పి. ఛటర్జీ, మరో 9 మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానికి జవాబుగా శ్రీ చావన్ ఒక ప్రకటన చేశారు. చావన్ ప్రకటనకు ముందు గంట సేపు చర్చ జరిగింది.

ప్రతిష్ట అన్న అంశాల పరిశీలనతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని చావన్ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వానికి "పూర్తి సహకారం" ఇవ్వాలన్నదే కేంద్రం ఉద్దేశం అని ప్రకటించారు.

గవర్నర్‌ను వెనక్కు పిలిపించాలన్న ఐక్యసంఘటన డిమాండుకు సంబంధించిన చర్చను, నిన్న బెంగాల్ శాసనసభలో గవర్నర్ ప్రసంగంలో కొన్ని భాగాలు చదవి వేయడం గురించిన చర్చను చేరుచేయాలని సభ్యులు అంగీకరించారు.

నిన్నటి సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నుండి తన కెటువంటి నివేదిక అందలేదని కాబట్టి తానుదానిపై వ్యాఖ్యానించనని శ్రీ చావన్ చెప్పారు.

ఈ సమస్యపై తదుపరి చర్చించాలన్న శ్రీ భూపేష్ గుప్తా (కమ్యూ) డిమాండ్‌ను హోం మంత్రి అంగీకరించారు.

ప్రస్తుత బెంగాల్ గవర్నరు తనను మార్చు చేయవలసిందిగా 1968 అక్టోబరులో కేంద్రాన్ని కోరారని చావన్ చెప్పారు. అప్పుడు మధ్యంతర ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా వదలిలో కొనసాగమని కోరాము. ఆయన అభ్యర్థన పరిశీలనలో వుంది అని ఆయన చెప్పారు.

లోక్‌సభలో చర్చ

పశ్చిమ బెంగాల్ ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ నిన్న చేసిన ప్రసంగంలో కొన్ని భాగాలను వదిలి వేసిన రాష్ట్ర గవర్నర్ ధర్మవీరపై సోమవారంనాడు లోక్‌సభ చర్చిస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘు రామయ్య నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఇందిరాగాంధి బర్మా పర్యటన

రంగూన్, మార్చి 5

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధికార హోదాలో బర్మా పర్యటననిమిత్తం రంగూన్‌కి ఈ నెలాఖరుకు వెడతారు.

దీనికి సంబంధించిన వివరాలను గురించి ఉభయ దేశాలమధ్య మంత్రులమధ్య చర్చలు జరుగుతున్నవి. కొద్దిరోజులలో వాటి వివరాలు ఉభయ దేశాలు ప్రకటిస్తాయి.

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ సంఘం రాయబారం

విజయవాడ, మార్చి 6

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్) తరపున అధ్యక్ష కార్యదర్శులైన శ్రీ యుతులు ఉప్పులేటి ప్రసాదరావు, వి. వి. రాఘవయ్య, శ్రీ చెన్నకేశవరావు, యస్. నాగలింగంగారలు, జిల్లాకలెక్టరు, విద్యాశాఖాధికారి, పరిషత్ కార్యదర్శి గార్లవద్దకు రాయబారాలు వెళ్ళి విజ్ఞాపనపత్రాలు మహాజర్లు సమర్పించారు.

జిల్లాకలెక్టరు తరపున పర్సనల్ అసిస్టెంటు ప్రతినిధివర్గం వివరించిన సమస్యలను అనుకూలంగా ఇర్చించి తగిన చర్యలు తీసుకొనగలమని హామీ యిచ్చారు.

జిల్లా విద్యాశాఖాధికారులు కూడా ప్రతినిధి వర్గం వివరించిన సమస్యలు శ్రద్ధతోవిని వెంటనే పరిష్కారమునకు ప్రయత్నించగలమని చెప్పారు.

జిల్లాపరిషత్ కార్యదర్శిగారు ప్రొవిడెంటు ఫండు ఎక్కౌంటు స్లిప్పులను గురించి తాముహామీ శ్రద్ధ తీసుకొన్నామని, త్వరలో అందగలవని, మిగతా సమస్యలపై త్వరలో ఉత్తర్వులు జారీ చేయగలమని చెప్పారు.

ప్రతినిధి వర్గం మార్చి 15 లోగా అన్ని సమస్యలు పరిష్కారం కానిచో రాష్ట్ర ఫెడరేషన్ అదేశానుసారం రర్నా తప్పక జరపవలసి వుంటుందని పై అధికారులకు ప్రతినిధి వర్గం వివరించటం జరిగినది.

మైన సమస్యలపై చర్చించాలని వలువురు సభ్యులు నేడు కేరళ శాసనసభలో వాయిదా తీర్మానాలకు నోటీసు యిచ్చారు.

తీర్మానాలపై స్పీకర్ తన రూలింగ్ వాయిదావేశారు.

సోవియట్ పాత్రికేయులబృందం హైద్రాబాద్ రాక

విమానాశ్రయంలో స్వాగతం

హైద్రాబాద్, మార్చి 6

హైద్రాబాద్, విజయవాడలలో స్థావిస్తే నిమిత్తం నలుగురు సోవియట్ ప్రతినిధులు విమానంలో యిక్కడకు వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంవద్ద స్థానిక పాత్రికేయులు, యితరప్రముఖులు స్వాగతం చెప్పారు.

శ్రీ రాజ్‌బహదూర్‌గౌడ్ వారికి పూలమాలలు వేశారు.

శాసన సభ్యులు, ప్రముఖ హిందీ రచయిత శ్రీ దుష్యంత్ మొహియుద్దీన్, ఇతర కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సభ్యులు శ్రీ మెహితాసేన్, శ్రీ నారాయణప్రసాద్ (మేనేజర్ పేట్రియట్, హైద్రాబాద్ బ్యూరో) శ్రీ రాంభొట్ల కృష్ణమూర్తి(ఇస్కస్ హైద్రాబాద్ శాఖకార్యకర్తలు) ఎ. ప్రభాకరరావు (విలేకరి విశాలాంధ్ర) వై. చంద్రశేఖరరావు. శ్రీ కె. పూర్ణచంద్రరావు (విశాలాంధ్ర విలేకరి) హాజరయ్యారు.

సోవియట్ ప్రతినిధివర్గంలో అలెగ్జిపాంచెన్‌కో, (ప్రావదామాస్కో) యూరీయాష్నీవ్ (ప్రావ్దా మాస్కో) యాకోవ్ లామ్మో. (సంపాదకులు ఇస్వెస్టియా మాస్కో న్యూస్) బి. బి. ద్రాంబయంట్స్ (మాగజైన్ కమ్యూనిస్టు మాస్కో) వున్నారు.

అనేక ప్రదేశాల సందర్శన అనంతరం ఈ నెల 9 న ఢిల్లీ బయలుదేరి వెళుతుంది.

విజయవాడ రాక

బి. బి. ద్రాంబియట్స్, అలెగ్జిపాంచెన్‌కో 8 వ తేదీ ఉదయం హైద్రాబాద్ నుండి విజయవాడ వస్తారు.

"లోక్‌సత్తా"కు ప్రభుత్వ రుణం నిలుపుదల

న్యూఢిల్లీ, మార్చి 7

గుజరాత్‌కు చెందిన లోక్‌సత్తా, జనసత్తా పత్రికలకు కేంద్ర ప్రభుత్వం యివ్వదలచిన 25 లక్షల రుణాన్ని యివ్వకుండా ప్రభుత్వం నిలిపి వుంచిందని సమాచారశాఖ మంత్రి శ్రీ నళ్యనారాయణసిన్హా ఈ రోజు రాజ్యసభలో ఒక అవ్యవధి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్రభుత్వం అవలంబించదలచిన పద్ధతిని ప్రెస్ కౌన్సిల్ ఆమోదించ లేదని ఆయన అన్నారు.

అవసరంవున్న పత్రికలకు రుణసౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రెస్ కౌన్సిల్ సంఘం యిచ్చిందని మంత్రి తెలిపారు.

కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం, రుణం మంజూరుకు అవలంబించవలసిన పద్ధతులు, పాటించవలసిన సూత్రాలు, వగైరాల గురించి ప్రెస్ కౌన్సిల్ అభిప్రాయాలను సవివరంగా ప్రభుత్వం కోరిందని అన్నారు.

ఆసియా దేశాల టూరిస్టు మంత్రుల మహాసభ

న్యూఢిల్లీ, మార్చి 6

మంత్రుల స్థాయిలో జరుగు దక్షిణ ఆసియా దేశాల యాత్రాభివృద్ధి ప్రాంతీయ సహకార సంస్థ సమావేశాన్ని ఇండియాలో జరిపించుటకుభారతప్రభుత్వంనిశ్చయించింది. మార్చి 14, 15 తారీఖులలో జరుగు సమావేశానికి దక్షిణ ఆసియాకు చెందిన అఫ్ఘనిస్తాన్, ఇరాన్, పాకిస్తాన్, సిలోన్, నేపాల్, మంగోలియా, ఇండియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈ ప్రాంతంలో యాత్రాభివృద్ధికి అవసరమగు చర్యలు తీసుకొనుటకు యీ దేశాల సహకారాన్ని గురించి చర్చించుటకు సమావేశం యొక్క ముఖ్య వుద్దేశ్యము.

వివిధ దేశాల మధ్య సహకారము. యాత్రాభివృద్ధి. ప్రచారసాధనాలు. మొదలగు విషయాలపై చర్చించ వచ్చునని తెలుస్తున్నది.

4 వ ప్రణాళికలో విశాఖ పోర్టు హార్బర్ అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 7

పెద్దపెద్ద ఓడలు రేవులోనికి రావడానికి వీలుగావిశాఖపట్టంపోర్టుహార్బర్‌ను నాలుగవ ప్రణాళిక కాలంలో అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు జరిగినట్టు నౌకా రవాణాశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఇనుపఖనిజాలను ఓడలకుఎత్తే ప్లాంట్‌ను విశాఖపట్టంలో రు. 57 లక్షల ఖర్చుతో నిర్మించడం జరుగుతున్నదని. దీనివల్ల ఏటా 4.5 మిలియన్‌టన్నుల నుంచి 6 మిలియన్ టన్నులవరకు ఖనిజాన్ని ఓడలకుఎత్తడం జరుగుతుందని శ్రీ గాదిలి గంగాధర్ ప్రశ్నకు శ్రీ రఘురామయ్య సమాధానమిచ్చారు.

సౌరాష్ట్ర సేన ఏర్పాటు

లోక్‌సభలో చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7

గుజరాత్ రాష్ట్ర విద్యార్థుల పట్ల, ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా సౌరాష్ట్ర సేనను ఏర్పాటు చేయుటకు విద్యార్థి నాయకులు నిశ్చయించినట్లు లోక్‌సభలో హోంమంత్రి శ్రీ చావన్ ప్రశ్నకు మూలకమైన సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము పరిస్థితిని గమనిస్తున్నదని తెలియజేశారు.

అసభ్యసాహిత్యంపై చర్యలు

దేశం నిండా పలు ప్రాంతాలలో అసభ్య సాహిత్యాన్ని ఎక్కువగా ప్రచురిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని దేశీయాంగ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా తెలియజేశారు. అలాంటి సాహిత్యాన్ని ప్రచురించకుండా దట్టరీత్యా తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలియజేశారు. అలాంటి సాహిత్యాన్ని నిషేధించుటకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నట్లుతెలిపారు. అలాంటి ప్రచురణలపై చర్య తీసుకొనుటకు వీలు కలిగించే న్యాయ నిబంధనలను పటుతరము చేయుటకు ఒక బిల్లును శాసనసభ సెలెక్టు కమిటి పరిశీలిస్తుందని తెలిపారు.

హిందీని దొడ్డి దారిన ప్రవేశపెట్టే ఉద్దేశ్యం లేదు

హిందీని దొడ్డి దారిన ప్రవేశపెట్టే వుద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదని తమిళనాడు ప్రభుత్వానికి తెలియజేసినట్లు, విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భక్తదర్శన్ లోక్‌సభలో ప్రశ్నకు మూలకమైన సమాధాన మిచ్చారు. వారి అనుమానాలు తీర్చామని చెప్పారు. రాష్ట్రంలోని స్వతంత్ర సేవా సంస్థలద్వారా బోధనచేస్తే తమ కేలాంటి అభ్యంతరము లేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై తక్కిన మంత్రులు తెలియజేశారని మంత్రి చెప్పారు. ఒకే ఉపాధ్యాయుడుగల 200 హిందీ విద్యాలయాలను నడుపుటకు 1,60,500 రూపాయలు మంజూరు చేశాము. ఇప్పటికి 110 హిందీ విద్యాలయాలను మొదలుపెట్టినట్లు తెలియజేశారు.

భాషా సమస్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పరస్పర అభిప్రాయ భేదాలులేవని కేంద్రం అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సమయాల్లో తెలియజేయటం జరిగిందని, శ్రీ శుక్లా లోక్‌సభలో రంజిత్‌సింగ్ మొదలగువారికి చెప్పారు. ఈ సమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

అబ్దుల్లా ప్రసంగాలు అభ్యంతరకరం

లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 7

కాశ్మీర్‌ను పదలి పాక్ ఆక్రమిత ప్రాంతంలోకి వెళ్లిపోయిన ప్రజల ఆస్తులపై కాండిక్లేటులకు హక్కులను కల్పిస్తూ ప్రభుత్వం ప్రకటించినట్లయితే కక్షపాతానికి దారితీస్తుందని షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటన చాలా విచారించదగ్గదని హోంమంత్రి శ్రీ చావన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు. సర్దుబాటు ఆయనపై దర్యాప్తుకొనుటకు గల అవకాశాలను కాశ్మీర్ ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి సావధాన తీర్మానానికి సమాధానంగా శ్రీ చావన్ తెలియజేశారు.

పై విషయాన్ని మత సంబంధమైన సమస్యగా చేయుటకు శ్రీ అబ్దుల్లా ప్రయత్నించారని. ఆ విధంగా చేయడమనటం ఆయన చెప్పుకునే లౌకికత్వానికే విరుద్ధమని శ్రీచావన్ తెలియజేశారు.

పాకిస్తాన్ యువకులు చేపట్టిన మార్గాన్ని అనుసరించి కాశ్మీర్ యువకులు కూడా తమకు రావలసిన దానిని పొందవలసిందిగా అబ్దుల్లా చెప్పినట్లు శ్రీ చావన్ తెలిపారు.

అబ్దుల్లా వెలుబుచ్చిన పాకిస్తాన్ అనుకూల అభిప్రాయాలను గురించి శ్రీ చావన్ తెలియజేయలేదని శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి అన్నారు.

ఇండియాపై ఆగ్రహం వెలిబుచ్చుతున్న శ్రీ భుట్టోకి, అబ్దుల్లాకి సంబంధముందేమో నని తాను అనుమానిస్తున్నట్లు శ్రీ శాస్త్రి అన్నారు. ఇండియా, కాశ్మీర్ విషయంలో అయూబ్ ఖాన్ విషయాన్ని అబ్దుల్లా ప్రస్తావించటం పాకిస్తాన్ విద్యార్థుల వలె ఇండియాలో ఆందోళన లేవదీయవలసిందిగా యువకులకు విజ్ఞప్తి చేయటం విచారించదగ్గ విషయమని శ్రీ చావన్ అన్నారు.

అస్సాంకు రు. 50 కోట్ల లోటు బడ్జెటు

షిల్లాంగ్, మార్చి 7

రు. 50.02 కోట్ల లోటులో అస్సాం ఆర్థికమంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ 1969-70 రాష్ట్ర బడ్జెట్‌ను ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

సూతనంగా పన్నులేమీ విధించబడలేదు.

రు. 99.46 కోట్లు ఆదాయం వుంటుందని రు. 107.76 కోట్లు ఖర్చు వుంటుందని శ్రీ త్రిపాఠి అందనా వేశారు. లోటు రు. 8.30 కోట్లు వుంటుంది.

పెట్టుబడి రు 116.42 కోట్లు వుంటుంది. ఈ సంవత్సరం అందనా వేసిన పెట్టుబడి రు. 118.16 కోట్లు.

బిర్లా వ్యవహారాలపై న్యాయ విచారణకు శ్రీ ధారియా డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 7

బిర్లా కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి కమిషన్ ను నియమించాలని కన్న రాజ్యసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేయగా యిద్దరు కాంగ్రెసు సభ్యులు మరియు శ్రీ యం. ఎస్. కౌల్ (నామినేటెడ్) వ్యతిరేకించారు.

సుదీర్ఘ చర్చలలో 7 గురు సభ్యులు పాల్గొన్నారు. మిగతా చర్చ సోమవారం నాడు కొనసాగుతుంది.

ప్రభుత్వం ఆరోపణలపై దర్యాప్తు కొనసాగించాలి. సభను ఒక దర్యాప్తేదికగా వుంచరాదు. దర్యాప్తుజరపడానికి స్థాయిసంఘం ఏర్పాటు కావాలని శ్రీ కౌల్ ఉద్రేకంగా మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ ముఖర్జీ ప్రసంగం తనకుఆశ్చర్యం కల్గించినట్లు మహారాష్ట్రా కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా చెప్పారు. దర్యాప్తులో జాప్యం జరిగితే బిర్లాలు తమపై వచ్చిన ఆరోపణల నాణ్యతాధారాలను త్రుంచి వేస్తారని, కాబట్టి విచారణలో జాప్యం చేయరాదని శ్రీ ధారియా చెప్పారు.

బిర్లా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, దానికి విదర్భనం దేశీయాంగ మంత్రి కుమారునికి బిర్లా కంపెనీలో ఏజెన్సీ వుందని ఎ. పి. ఛటర్జీ ఆరోపించారు. ఇంకో బిర్లా కంపెనీలో శ్రీముఖర్జీకి వాటావుందని ఆయన అన్నారు.

కమిషన్ నిర్ణయంలో జాప్యంకంటే ప్రభుత్వమే న్యాయ విచారణ జరిపించాలని శ్రీ పాండే అభిప్రాయపడ్డారు.

శ

తరిగొప్పుల, అక్కరాజుపల్లి గ్రామాల్లో

కమ్యూనిస్టు కార్యకర్తలపై పోలీసుల హింసాకాండ

మత్తు పానీయాలతో పోలీసులను వశం చేసుకొన్నామన్న ధీ..తో కాంగ్రెసు గూండాల స్వైర విహారం

జనగామ, మార్చి 7

వరంగల్ జిల్లా, జనగామ తాలూకా తరిగొప్పుల, అక్కరాజుపల్లి గ్రామాల్లో కాంగ్రెసు గూండాల దౌర్జన్యాలపై పోలీసువారు ఎలాంటి చర్యతీసుకోపోగా, వారితో లాలూచీపడి కమ్యూనిస్టు పార్టి కార్యకర్తలపై హింసాకాండకు దిగారు గూండాలు పోయిందిన మత్తుపానీయాల్లో పొర్లాడుతూ పోలీసులు, సబ్‌యిన్‌స్పెక్టర్ వాగిలోవారే కాట్లాడుకొనే స్థితికి దిగటంతో గూండాలు పెల్లుబికిపోయి, విచ్చలవిడిగా దౌర్జన్యాలకు తలపడ్డారు.

తరిగొప్పుల గ్రామములో, కాంగ్రెసు చెట్టు ఎక్కనివ్వలేదు ఈ విషయాన్ని పేదతో తలమణి అవుపున్న గూండాలు 50 తాలూకా నాయుళ్లో ఒకరైన శ్రీ సుంకరి మంది ముప్పిది వెంకటరెడ్డి కోడూరు సత్య నర్సింహులుకి తరిగొప్పులనుపెళ్ళి గీత కార్మికులు చెప్పగా శ్రీ నర్సింహులుగారు కమిటి నారాయణరెడ్డి, పింగిలి పాపిరెడ్డి, జిద్దిగె సభ్యులు నలుగురు అక్కరాజు పల్లికి వెళ్ళి లబ్దయ్య, అర్జుల రాఘవేంద్రారెడ్డి (పోలీసు విషయాన్ని తెల్పుకుని, మిగతా కార్మికులను పటేలు)ల నాయకత్వాన తాలూకా వ్యవహారాలు పిలిచి సమస్యను శాంతియుతంగా కార్మిక నాయకుడు శ్రీ సుంకరి నర్సింహులు పరిష్కరించుకోవటం జరిగింది. అక్కరాజు ఇంటిపై దాడిచేసి హత్య చేయ ప్రయత్నించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే. ఈ సంఘటనగురించి విచారించి చేయడం జరిగింది. అక్కరాజు పల్లి. గ్రామ కమిటి సభ్యుడు శ్రీ గాలి గుండాలమీద చర్య తీసుకోవలసిందిగా. మల్లయ్య కూతురు వివాహ సందర్భంలో పోలీసు డి. ఎస్. పి. కి తాలూకానాయకులు తరిగొప్పుల నుండి వచ్చినవారికి గ్రామ శ్రీ జి మోహన్ రెడ్డి శ్రీ డి. వి గౌడ్‌లు ముఖ్యులకు కొందరికి విందు భోజనాలు మై మో రాండం యివ్వడం జరిగింది. ఏర్పాటు చేసినందున, విందు పూర్తి అయిన దౌర్జన్యానికి గురియైన వ్యక్తులుకూడ వ్యక్తిగతంగా దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని తర్వాత ఆ గూండాలను అరెస్టుచేయ వీధిలో కొందరు పిచ్చాపాటి మాట్లాడు నేటివరకు లేదు. విచారణ జరవలేదు. ఫిబ్రవరి 20 వ తేదీన కుంటారు. ఫిబ్రవరి 20 వ తేదీన యిదే గూండాలు పార్టీ సానుభూతిపరులైన శ్రీ డి. భూమయ్య తన దొడ్డి వద్ద ఏకువులకు పేర వేస్తుండగా యీ గ్యాంగులోని కొందరు కిష్టారెడ్డి, చెంద్రారెడ్డి, వగ్గెరాలు డి. భూమయ్యను దెబ్బలుకొట్టి ఒక చెవ్వును నగం తొలగించివేశారు. ఈ విషయంలో పై గూండాలమీద చర్యకై పోలీసులకు దరఖాస్తు పెట్టగా యింతవరకూ విచారించిన దిక్కులేదు. దీనితో గూండాలు మరీ పెల్లుబికారు.

ఫిబ్రవరి 24 వ తేదీన యిదే గ్రామంలో డ్రామా జరిగింది. బందోబస్తు గురించి సర్కిలు సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు ఉగయమే వచ్చారు. దినమంతా యీ సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా పోలీసులు గూండాలతో కలిసి తాగారు. తిన్నారు. రాత్రి వారిలో వారికి మాట పెరిగి డ్రామాముందు ఎస్ ఐ భూతులు తిడుతూ దెబ్బలు కొట్టారు. తెల్లవారి ఎస్. ఐ. పోలీసులు వారిలోవారు తాగేసి దప్పున తాకుతున్నారు. దీనితో గూండాలకు ఎట్టవగ్గాలు లేకుండా అయ్యింది. పొద్దంతా తాగడం. పార్టీ కార్యకర్తలను బెదిరించడం గ్రామములో కమ్యూనిస్టుపార్టీని లేకుండా చేస్తాం. రోజూ ఒకర్ని తింతాం. పమ్ములిని ఎవరేమి చేయలేరంటూ పై పటనలకు ముందే గ్రామ కమిటి సభ్యులైన శ్రీ రావుల వెంకయ్యను, గుండ సత్యనారాయణరెడ్డి కొట్టాడు. అలాగే బి నారాయణమీద చేయిచేసుకున్నాడు. ఈ విధంగా గ్రామంలో గూండాలు స్వైర్య విహారం చేస్తూ తరిగొప్పులలో కమ్యూనిస్టులను తన్నితే దిక్కు లేదు అని, మైలు దూరంలో వున్న అక్కరాజుపల్లిలో కమ్యూనిస్టులను లేకుండా చేస్తామని ఈ గూండాలు బహుకుచేశారు. ఈ నెల 1 వ తేదీన తరిగొప్పుల, కోడూరు సత్యనారాయణరెడ్డి, పాపిరెడ్డి, లబ్దయ్య, సాలమన్, రాఘవేంద్రారెడ్డి మొదలగు ఈ గూండాలు అక్కరాజుపల్లి వెళ్ళి కాంగ్రెసుకు చెందిన తమ అనుయాయులతోకల్సి కమ్యూనిస్టుపార్టీ కుటుంబాలు, తొన్నగాని భూమయ్య, తొన్నగాని రామస్వామి (గీత కార్మికులు)కల్లుతాటి చెట్లుఎక్కకుండా అటుకాయించి ఎక్కితే నరికి తంపుతామని గొడ్డండ్లు పట్టుకుని తిరిగారు.

మధిర తాలూకాలో నీటి ఎద్దడి

మధిర, మార్చి 7

ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో యీ సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల మొదటి నిండిన చెరువుక్రింద వరి నాట్లు వేయబడ్డవి. చివర కురిసిన వర్షాలవల్ల చెరువులు నిండినా నాట్లువేసేతరుణం దాటినందున వరిపైర్లు రేయలేదు. వరిపైరువేసినచెరువులలో నీరు అయిపోయింది. వరి వేయని చెరువులలో, అవైనా పెద్ద చెరువులలో మాత్రము కొద్దిగా నీరుంది

గ్రామాలలో బావులన్నీ బొట్టుపోయినవి. సరిగా బుంగలు ఊరుగుటలేదు. పూడికలు తీయించినా ప్రయోజనము కనబడటలేదు. మోటబావుల స్థితికూడా దాదాపు ఇదే విధంగా వుండటంచే పైర్లు ఎండిపోతూ వున్నాయి.

ఈ సంవత్సరం ఆహారధాన్యాలు వున్నా త్రాగటానికి నీటికొరత తీవ్రంగా వుంది పశువులకు నీరు దొరుకుట ఒక పెద్ద సమస్యగా వుంది వంటవండేటానీటి కొరత వల్ల ప్రజలు, పశువులు ఇక్కట్లకు గురవుతున్నారు. దాదాపు 80 సంవత్సరాల వృద్ధులు సైతం యిట్టి నీటి ఎద్దడిని ఎదుర్కొనలేదని చెప్పుతున్నారు.

గాస ప్రభుత్వం వెంటనే గ్రామాలలోని బావులను లోతు గొట్టించుట ద్వారాను, గ్రామాలలో నీటి ఎద్దడినుంచి ప్రజలను కాపాడవలసిందిగా కోరుచున్నాను. తరుణం మించిన తర్వాత ఏ ఎంచేసిన ప్రయోజనం లుండదు. నీటి ఎద్దడిని తట్టుకొనుట చాలా గడ్డు సమస్యగా నేడున్నది.

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుక

జాటూరు, మార్చి 7

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా జాటూరు వాస్తవ్యులు శ్రీ జె. రామచంద్రారెడ్డి తన కుమారుడు జె. రాజశేఖరరెడ్డికి, శివలక్ష్మమ్మకు ఈ నెల 1 వ తేదీన వివాహముచేసిన సందర్భంగా తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 25 విరాళం సమర్పించారు.

పెనుమకూరు గ్రామ కమ్యూనిస్టు శాఖ మహాసభ

కంకిపాడు, మార్చి 6

కృష్ణాజిల్లా కంకిపాడు బ్లాక్ పెనమకూరు గ్రామ పార్టీ శాఖ సభ్యుల మహాసభ ఈనెల 3 వ తేదీన శ్రీ మొవ్వ ఆశీర్వాదం అధ్యక్షతను జరిగినది.

గ్రామంలో గత సంవత్సరాన్నర కాలంగా పార్టీ కార్యకలాపాలను సమీక్షించడం జరిగినది. ఆరుగురు కాండిడేట్ సభ్యులతోసహా 18 మందితో శాఖ పునర్నిర్మాణం చేయబడినది. పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలందుకు శ్రీ పిడ్డు శేషయ్య కార్యదర్శిగాను శ్రీయుతులు మొవ్వఆశీర్వాదం మరీదుపూర్ణచంద్రరావు, వల్లూరు రామచయ్య, గంటా వెంకటేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా అయిదుగురితో గ్రామ కమిటీ ఎన్నుకోబడినది

కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మైనేని లక్ష్మణస్వామి కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ మండవ వెంకటనారాయణ కౌన్సిల్ సమ్మేళన డెలిగేటు సత్యన్నారాయణ బ్లాక్ కమ్యూనిస్టుసమితి ప్రతినిధులుగా హాజరయినారు.

చేబ్రోలులో యునైటెడ్‌ఫ్రంట్స్ సంఘం ప్రారంభోత్సవం

చేబ్రోలు, మార్చి 5

గుంటూరుజిల్లా చేబ్రోలులో ఇటీవలనే శ్రీ వాసుదేవ్ యునైటెడ్‌ఫ్రంట్ ఆర్గనైజేషన్‌కు ప్రారంభోత్సవముచేస్తూ, సాంస్కృతిక కార్యక్రమములను గూర్చి యువకులు, వారి బాధ్యతనుగూర్చి వివరించారు.

ఇది యూత్ ఫెడేరేషన్ అనుబంధ శాఖగా ఉండగలదు. చేబ్రోలులో ఉన్న నాలుగు అనుబంధశాఖలతోపాటు ఇతర గ్రామాలలో ఉన్న యూత్ నెనెట్ బ్రాంచీల సంఖ్య పదిహేనుకు పెరిగినది. యునైటెడ్ ఫ్రంట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులుగా శ్రీ మునిశేఖర్ రావు, కార్యదర్శిగా శ్రీ బుల్లెయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

చేబ్రోలులో గాలిబ్... శతజయంతి

గుంటూరుజిల్లా చేబ్రోలులో ఈనెల 3 వ తేదీన చేబ్రోలు ఇన్సూన్ అధ్యాన్న మీర్జా గాలిబ్ శతజయంతి జరిగింది. ఈ సభకు శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ. అధ్యక్షత వహిస్తూ గాలిబ్‌ను గురించి వివరించారు. ఇంకా శ్రీ వాసుదేవ్, పి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు సభలోపాల్గొనిరి. తర్వాత ఇన్సూన్ జనరల్‌బాడీ సమావేశం జరిగింది ఇన్సూన్ అభివృద్ధికొరకు కొన్ని ప్రతిపాదనలు శ్రీ వాసుదేవ్ సూచించటం వాటిని ఆమోదించటం జరిగినది. ఈ సందర్భముగా ఇప్పటికే యూత్ నెనెట్ బ్రాంచీగల కోనూరు గ్రామంలో ఇన్సూన్ స్థాపించటం జరిగినది. ఇంకా ముట్లూరు, తేళ్ళూరు ఊటుకూరు, పొన్నూరులలోకూడా యూత్ నెనెట్ బ్రాంచీలలో ఇన్సూన్ స్థాపనకు ఏర్పాట్లు జరిగినవి.

గుంటూరులో ఆంధ్రకేసరి సేవాసమితి ప్రారంభం

గుంటూరు, మార్చి 5

గుంటూరురామచంద్రపుర అగ్రహారంలో ఈ నెల 1 వ తేదీన యువకులు సమావేశమై భావ సమైక్యతతో ఉత్సాహంగా సాంఘిక కార్యక్రమములను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సత్వరమే పరిష్కరించుటకు దక్షిణ స్వాతంత్ర్య సమరయోధులు అయిన శ్రీ శ్రీ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు స్మృతి చిహ్నంగా వారి అడుగుజాడలలో కార్యక్రమములను నిర్వహించుటకు ఆంధ్రకేసరి సేవాసమితిసంఘమును యేర్పాటుగావించారు.

నూతన సంవత్సర మునకుగౌరవాధ్యక్షులుగా శ్రీ అడపాచిన వెంకటస్వామి అధ్యక్షులుగా, శ్రీ తాళ్ళపూడి రామారావు ప్రధానకార్యదర్శిగా, శ్రీమాన్ ఎస్. కె. ఆచార్య సహాయ కార్యదర్శిగా శ్రీ ఏ. నరసింహారావు కోశాధికారిగా, శ్రీ దొడ్డి అక్కేశ్వరరావు, మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మిగతా 5 గురు సభ్యులను నియమించుటకు కార్యవర్గానికి అధికారమివ్వటమైనది.

తెలంగాణా బాధితులకు సహాయం

ఈ నెల 2వ తేదీన సేవాసమితి సభ్యులు శ్రీమాన్ ఎస్ కె. ఆచార్య ఆధ్వర్యమున రామగుండంలో గత మాసం తెలంగాణా రాక్షస కృత్యాలకు గురి అయి నేడు గుంటూరు నల్లచెరువు సమీపంలో చేరుకుటుంబాలను, వారి పశువులకు వస్త్రాల ద్వారా విధిని వసూలు చేసి వారికి భోజన వసతి సౌకర్యములను, పశువులకు మేత సమకూర్చుటమే గాక, వారి కుటుంబంలోని 15 మంది సభ్యులకు పని పాలలు చూపించి జీవనోపాధిని ఏర్పాటు గావించిరి.

రాజమండ్రి వార్తలు

రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలకు విరాళం

రాజమండ్రి వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షతను నిన్న జరిగిన ఒక సభలో రాజమండ్రి పట్టణ పురాతన వర్తక సంఘాధ్యక్షులు శ్రీ ఎరికల తాతబ్బాయి తమ సంఘం తరపున రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలకు రు. 1118/- లను విరాళంగా సమర్పించారు.

ఈ మొత్తాన్ని కళాశాల సంఘ అధ్యక్షులు శ్రీ కొవ్వేటి లింగరాజు స్వీకరించారు.

ఆంధ్ర యువజన సమితి కార్యవర్గ సమావేశం

రాజమండ్రిలోని ఆంధ్ర యువజనసమితి కార్యవర్గ సభ్యుల సమావేశం స్థానిక న్యూ ఆర్యవేదన్‌లో కొప్పినీడు సత్యప్రసాదరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు తల్రా లింగినాయుడు, అసుల వెంకటేశ్వరరావు, నక్కా మురళీకృష్ణ, చింతా సత్యనారాయణ, ఎం డి సజీనుద్దీన్, దేవిశెట్టి సత్యనారాయణరావు, ఎం. వెంకటేశ్వరరావు, డి. వి ఎస్. శాస్త్రులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొని కమిటీకి కో-ఆప్ట్ చేస్తూ తీర్మానించారు.

శ్రీ తిరుపతి గోవిందరాజులును సహాయ కార్యదర్శిగాను, శ్రీ తల్రా లింగినాయుడును కోశాధికారిగాను వ్యవహరించుటకు అధికార మిస్తూ తీర్మానించారు.

ఆంధ్ర, తెలంగాణా సమస్యలపై, ఎట్టణంలోని ప్రస్తుత సమస్యలయిన నీటిసమస్య విభజన, దోమలబాధ, తదితర విషయాలపై తీర్మానాలు చేశారు.

నర్సాపురం మున్సిపల్ మార్కెట్టు బిల్డింగ్స ప్రారంభోత్సవం

నర్సాపురం, మార్చి 5

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాల్టీచే నిర్మింపబడిన మార్కెట్టు భవనాలను ఈనెల 2 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది.

ఇంతపుక్రితం గ్రామవాడిగా ఉపయోగపడే పాత బిల్డింగును పడగొట్టి ఆధునిక సౌకర్యాలు గల 12 గదులతో రు. 65 188 ఖర్చుతో ఈభవనాలు నిర్మింపబడ్డాయి. వీటిలో 3 గదులు గ్రామవాడికి ఆఫీసుకిఇవ్వబడతాయి మిగిలిన 9 గదులు పబ్లిక్ పాట పెట్టగా వర్తకులు మొత్తం 3 సంవత్సరములకు 35 వేల రూపాయిలకు పాడుకొన్నారు.

ఈ కార్యక్రమం నర్సాపురం సబ్ కలెక్టరు శ్రీ యస్. వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగింది.

భవనములకు ప్రారంభోత్సవం ఘనమిని సబ్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు చేశారు.

నర్సాపురం రేట్ పేయర్స్ సంఘం సమావేశం

నర్సాపురం, మార్చి 7

నర్సాపురం పట్టణ రేట్ పేయర్లసంఘ సమావేశం నిన్న శ్రీ సి. హెచ్. సుబ్రహ్మణ్యం ధర్వేశీ అధ్యక్షతను జరిగింది.

నర్సాపురం పట్టణంలో దోమలబాధ చాలా ఎక్కువగా వున్నందువలన అంటువ్యాధులు ప్రబలుతున్నవి. పట్టణంలోని నైట్‌సాయిల్ కాలంలో ఎత్తివేయుట లేదు. పట్టణానికి దక్షిణం వైపున కంపోస్టు పేస్తున్నారు. దానిని మార్చి ఉత్తర వైపున కంపోస్టుగ్రౌండ్ ఏర్పాటుచేయాలి. ఈ విషయాలను మునిసిపాల్టీ తీసుకొని పట్టణ రాష్ట్రపతి పాలనను మెరుగుపరచాలని తీర్మానించారు.

నర్సాపురం ఆర్. టి. సి. డిపో లో ప్రయాణీకులకు మరుగుదొడ్డి సౌకర్యం కలిగించాలని. మొగల్తూరు బస్‌స్టాండ్ ముత్యాలపల్లి రేవువరకు పొడిగించాలని, నర్సాపురం నుండి మొగల్తూరువరకు ప్రస్తుతం తీసుకుంటున్న 55 పైసలురేటు ముత్యాలపల్లి రేవువరకు తీసుకుంటున్నప్పటికి అరమైలు ఇవతల ప్రయాణీకుల్ని దించివేయుటవలన బండిగారి, రిక్షాగాని లేని ఆటోలు నుండి రేవువరకు పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారని మరొక తీర్మానంలో వివరిస్తూ ఆర్. టి. సి. అధికార్లను కోరారు (వి. వి.)

పోలీసు మద్దతుతో భూస్వామి దౌర్జన్యం

ఏదులబాదగ్రామంలో పేదలుకొన్న భూమిని తనఖాపెట్టి రుణం పొందటానికి యత్నం

యేదులబాద, మార్చి 7

వర్కి తాలూకాకు చెందిన యేదులబాద గ్రామములో ఆ గ్రామ యెరుకల, గొల్ల మాలలు మొత్తం 12 కుటుంబాల వారు మెట్ట భూమిని ఎకరానికి రు. 400 చొప్పున దర చేసి భూస్వామి గాయిలు మల్లాజి వద్ద 1955వ సంవత్సరంలో కొన్నారు.

ఈ భూమిని నానా దారలు ఫిడీ తరి భూమిగా మార్పు చేసుకున్నారు. తమ జీవనోపాధికై ఆ భూమి తై ఆధార పడి కృషి చేస్తున్నారు.

18 సంవత్సరాల తరువాత ఇప్పుడు ఆ భూస్వామి గటుకేశ్వరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుతో ఆ పేదలకు అమ్మినభూములను భూమి తనఖా ద్వారాసో పెట్టి అప్పు పొందడానికి ఎయత్నించగా ఆ పేదలు వెళ్ళి ఈ భూములు తాము కొన్నవంటు వాటిపై ప్రభుత్వం ఎలాంటి అప్పు భూస్వామికి ఇవ్వవద్దని మొరపెట్టుకొన్నారు. ఈలాంటి అక్రమ దర్యలను అడ్డుపడిన ఈ పేదలను లొంగదీసుకొనడానికి సంక్రాంతి పండుగరోజున రాత్రి 2 గంటలకు పోలీసులను వెంటబెడుకొని ఇండ్లపై దాడిచేసి దొరికిన శ్రీ మెంగ లింగయ్యను నిపరీతంగా దెబ్బలు కొట్టారు. ఈ విషయం పనికట్టి పేదలు పోలీసుల చేతికి చిక్కకుండా తప్పుకొని, రెవెన్యూ మంత్రికి ముఖ్యమంత్రికి తమపై జరుగుతున్న అన్యాయాలను జనవరి 10 వ తేదీన తెలియజేసుకున్నారు. ఇంతవరకు ప్రభుత్వం ఏ చర్య తీసుకోలేదు. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేని ఈ నిర్లక్ష్య స్థితి చూచి భూస్వామి, పోలీసు దౌర్జన్యకాండ ఎగాకాష్ఠ నందుకొన్నది. ఈ భూములు కొన్న పేదలను పట్టుకొనడానికి గ్రామంలో ఇల్లిల్లు వెతకడం. దొరికిన వారినెల్లా గటుకేశ్వరం పోలీసు స్టేషన్‌కు పట్టుకెళ్ళి దాదాలు పెట్టడం మామూలు అయిపోయింది. ఈ ప్రహసనమైన దౌర్జన్యం నిరాటంకంగా సాగిందబడుతుంది ఇలాంటి దౌర్జన్యాల్ని వెంటనే ప్రభుత్వం అరికట్టుటకు తగు చర్య తీసుకోకపోతే గ్రామములో అశాంతి ప్రబలి పోతుంది. ప్రజలు తమ ధన, మాన, ప్రాణాలు కోలాంటి రక్షణ లేకుండా పోతున్న ఈ ఘోరమైన ఈ స్థితికి చాలా భయ భ్రాంతులలోనున్నారు.

ఆర్ట్సు అండ్ క్రాఫ్టు టీచర్లకు టి. టి. సి. మినహాయింపు

వివరాలకై డైరెక్టరు పుత్తడ్వు

సత్తెనపల్లి, మార్చి 4

టెక్నికల్ టీచర్సు సర్టిఫికేట్ పొందకుండా ఏవేండ్లనుండి సర్వీసునందుచున్న ఆర్ట్సుటీచర్సు, డ్రాయింగు టీచర్సుకు, టి. టి. సి మినహాయింపు యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ట్సు & క్రాఫ్ట్ టీచర్సు అసోసియేషన్ వారు ప్రభుత్వానికి చేస్తున్న విజ్ఞప్తి సానుభూతితో పరిశీలించి యిదివ్వ తగు తన్నలు తీసుకునేందుకు ఎవరెవరికి యీ వర్తింపు కావలసింది వివరాలు పంపమని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వు పంపినట్లు ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. పి. మస్తానయ్య తెలియజేస్తున్నారు.

డైరెక్టరు ఉత్తర్వు ప్రకారంగా ఎండేండ్లనుండి సర్వీసునందుండి టి. టి. సి. పొందని క్రాఫ్ట్‌టీచర్సు, డ్రాయింగుటీచర్సు వారి మేనేజ్‌మెంటుద్వారా డైరెక్టరుకు విజ్ఞప్తి పంపామని యీ వివరాలు తెలిపే నిర్ణీతపారం తమవద్దనుండి తెప్పించుకొని వెంటనే విజ్ఞప్తి పంపించగోరాలని, సర్వీసులోనున్న అనేకమందికి దీనివల్ల మేలు చేకూరగలదని శ్రీ మస్తానయ్య తెలుపుతున్నారు.

చింతకానిలో పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసు

ఖమ్మం, మార్చి 7

ఖమ్మం పట్టణానికి 8 మైళ్ళ దూరంలో రైల్వే స్టేషన్ కలిగివున్న చింతకాని గ్రామంలో యీనెల 1 వ తేదీన ఖమ్మం టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి యింజనీరింగ్ సూపర్ వైజరు శ్రీ యస్. ప్రకాశరావు టెలిఫోన్ ఆఫీసును ప్రారంభోత్సవం గావించారు. దానివల్ల ప్రజలకు అనేక వార్తా సౌకర్యాలు చేకూరాయి. (వి. వి.)

గోదావరి ఖని శాంతి సంఘం

21 మంది సభ్యులతో ఏర్పాటు

గోదావరిఖని, మార్చి 7

పెద్దపల్లి "రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు" శ్రీ వి. సీతారామ నారాయణచే గోదావరిఖని శాంతిపథక సంఘం 21 మంది సభ్యులతో ఫిబ్రవరి 27 వ తేదీన ఏర్పాటు చేయబడి కాలరీ ఏరియాలు శ్రీ కె. యస్. త్రిమూర్తి సర్ అధ్యక్షతన నెహ్రూ మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సమావేశమైంది

సమావేశారంభములో శ్రీ సీతారామ నారాయణ జనవరి 30, 31 వ తేదీలలో గోదావరిఖనిలో జరిగిన దుర్ఘటన ఘటనలను ప్రస్తావించి, భవిష్యత్తులో పట్టణంలో పూర్తి శాంతి ఏర్పడేందుకు నేటిసమావేశం అవసరమని తాత్పర్యాలు తెలిపారు. ప్రజల ధనానికి ఏమాత్రమూ తావులేని విధంగా కృషి చేయాలన్నారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ భద్రయ్య మాట్లాడుతూ తాము శాంతియుతంగా జరుపుదలచిన ఉద్యోగులను కొన్ని దుష్టశక్తులు అవకాశంగా తీసుకొని గోదావరిఖని పట్టణములో కొన్ని ఘోరాలు జరిపినందుకు తాము చింతిస్తున్నామని భవిష్యత్తులో ఒకరికి అటువంటి అవకాశము రాని విధంగాను, పట్టణంలో శాంతి నెలకొనే విధంగాను వ్యవహరిస్తామన్నారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఏ. రాజమల్లు కూడా ఉపన్యసించారు.

సర్దార్ టవర్‌మెన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు కార్మికులను అప్పుడపుడు సమావేశ జరిపి నాయికంగా వారిలో చైతన్యం వచ్చేందుకు కృషిచేయటం అవసరమన్నారు.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీమారెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఏండ్లతరబడి ఒకతల్లి పిల్లలవలే కలిసి మెలిసి పని చేసుకుంటున్న కార్మిక వర్గంలో ప్రాంతీయ తత్వం తద్వారా తోటి సోదరునిపై ద్వేషం అకస్మాత్తుగా చెలరేగటానికి కొందరు సంఘ విద్రోహులు పని కట్టుకుని కల్పించి ప్రచారంలో పెట్టిన పుకార్లు కారణమనిన్నీ, జరిగిపోయిన దుస్సంఘటనలు ఉపేక్షించుకుని, కార్మిక వర్గం ప్రశాంతపరచి వెళ్ళిపోయిన ఆంధ్ర కుటుంబాలు యీ నాడు తిరిగి వస్తుంటే వారికి పూర్తి సానుభూతి సహకారం చూపుతున్నారని జనరల్ కార్యదర్శి సంఘం కార్మిక వర్గంలో ప్రాంతీయ తత్వాన్ని పూర్తిగా దూరంచేసి పరస్పర అవగాహనతో, సోదరభావంతో మెలిగే విధంగా కృషి చేయటానికి తాయశక్తులా ప్రజల్నిందాంనీ అన్నారు.

కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి రాష్ట్రకమ్యూనిస్టు కమిటీసభ్యుడు డాక్టర్ సి. హెచ్. వెంకట్రామారావుగారు, మాట్లాడుతూ భూస్వామ్యవర్గాలు, ఫ్యూడల్ శక్తులు యీనాటి పరిస్థితులు వెనుక ఎలా నాటకం ఆడుతున్నది పూసగుచ్చినట్లువివరించారు

బి యస్. టి యస్. కి సంబంధించిన రమణారెడ్డి, సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ పి. యస్. త్రిమూర్తిగార్, జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యుడు శ్రీ అహమద్ ఖాన్ అన్వార్ కూడా మాట్లాడారు.

గుడివాడలో స్కూటర్ ప్రమాదం

ఒక వ్యక్తి మృతి

గుడివాడ, మార్చి 7

గుడివాడలో ఎలక్ట్రిక్ స్టేషన్ ముందు ఫిబ్రవరి 28 వ తేదీన స్కూటరు ఢీ కొట్టగా శ్రీ బూరా శేషయ్య (నాగమల్లాపాడు) అప్పటికప్పుడే మృతి చెందాడు.

శ్రీ ఎస్. అనే మరొకతను శీఘ్రంగా గాయపడి, ఆస్పత్రిలో చేర్పబడ్డాడు. స్కూటర్ డ్రైవరు, శ్రీ, గుడివాడ శ్రీరామమూర్తి గుడివాడ పట్టణం నివాసి ప్రమాదానికి కారణం ఇంతవరకు ఎట్టి దర్యాప్తు తీసుకోలేదు.

రేడియో

ఆదివారం మార్చి 9
శక 1880 ★ ఫాల్గుణ 18

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె.వా; 7.15 సంగీత శిక్షణ. దేశభక్తి గేయం; 7.30 అమర వాణి; 7.45 హిందీపాఠము; 8.15 అం.వా; 8.30 బొమ్మరిల్లు; 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 రంగవల్లి; 1.30 అం. వా; 1.40 పనిచి పండులు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3.00 కడుపు చుమ్మలు - నాటిక; 4.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: చిలకపూడి వెంకటేశ్వరశర్మ; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం; వా; 6.05 ప్రాం. వా; 6.15 బ్రహ్మనాయుని బొద్దాయము వీరవదం; 7.00 తె.వా; 7.15 పంటసీమలు 7.45 తరుణ భారతి హై. నుండి రేలే; 8.15 చిత్రతరంగిణి; 8.45 హిం. వా; 9.00 అం. వా; 9.15 రాగం, తానం, పల్లవి: వి. రామచంద్రరావు: వయొలిన్: కె సీతారాం: మృదంగం: 10.00 చిలకపూడి వెంకటేశ్వరశర్మ; 10.30 అం. వా; 10.35 జనగణమన. సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ; 7.30 అమరవాణి: సంస్కృతం; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 అం. వా; 8.30 వయొలిన్; 9.00 వాతావరణసూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 రంగవల్లి; 1.30 అం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, చిత్రసీమ; 2.15 దాలానందం; 3.00 కడుపు చుమ్మలు - (నాటిక); 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడప మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా; 7.15 పెళుగుబాటు; 7.30 లలిత సంగీతం; 7.45 తరుణ భారతి; 8.15 క్షయ వ్యాధి-దాని నివారణోపాయాలు; 8.25 ఈ మానవపాట; 8.30 మీదుకోరిన పాటలు; 8.45 హిం. వా: (కడప, విశాఖపట్టణాలు మాత్రమే); 9.00 అం. వా: 9.15 రాగం, తానం, పల్లవి; 10.10 విజయవాడ వలె; 10.30 అం.వా; 10.35 వాతావరణసూచన; జన-గణ - మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా: 6.45 సుగంధగీత; 7.00 అందాదాన్ అప్టే; 7.30 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపటి నే; 2.10 ఉ. వా: 2.20 సుగంధగీత; 2.30 బచ్చోం కేలియే; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 నర్త.; 8.30 అందాదాన్ అప్టే 9.00 చిత్రపట్ నే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 జనగణమన. ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1969 మార్చి 8 శనివారం

జాతీయ స్థాయిలో కాంగ్రెసు వ్యతిరేక పోరాటం

వామపక్ష పార్టీలు కాంగ్రెసుకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని రాష్ట్ర స్థాయినుండి అఖిలభారత స్థాయికి విస్తరింపజేయాలని కేరళ ఐక్యసంఘటన వార్షికోత్సవ సందర్భంగా త్రివేండ్రం వ్యాసంలో శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

అటువంటి విస్తరణ ద్వారానే మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలకూ- వామపక్ష ప్రజాతంత్ర శక్తులకూ మధ్య నిజమైన పోరాటం ప్రారంభమవుతుందని గూడా ఆయన చెప్పారు.

1967 సాధారణ ఎన్నికల అనంతరమే ఈ పిలుపుకు సమయం వచ్చింది. మధ్యంతర ఎన్నికల ఫలితాల తర్వాత దీని అవసరమూ, అవకాశమూ, మరింత హెచ్చిందనటంలో సందేహం లేదు.

ఆ ఎన్నికలు ముగిసిన వెంటనే 1967 ఏప్రిల్ మాసాంతంలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశం ఈ పిలుపునే యిచ్చింది.

"ఈ పరిస్థితులలో సహజంగానే వామపక్ష ప్రజాతంత్ర శక్తులు అభివృద్ధినిరోధకుల పథకాలను భగ్నం చేసేందుకు తమ స్వంత చొరవనూ, ఐక్యతనూ సాధ్యమైనంత ఉన్నత స్థాయికి వృద్ధిచేయవలసిన బాధ్యతవుంది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా జాతీయ స్థాయిలో తగిన ప్రత్యామ్నాయ శక్తిని నిర్మించవలసి వుంది."

1968 ఆగస్టులో మరొక తీర్మానంలో "పార్టీ ప్రధాన కర్తవ్యమేమంటే - నట్టు మెట్టు గా ప్రజాతంత్ర కార్యక్రమ ప్రాతిపదిక గలిగిన వామపక్ష ప్రజాతంత్ర ఐక్యసంఘటన నిర్మాణం మీద ప్రజా ఉద్యమ దృష్టి కేంద్రీకరించటం, తద్వారా కాంగ్రెసు పరిపాలన పతనం కావటంతో ఏర్పడ్డ ఖాళీని భర్తీ చేయగల దక్షత గలిగిన ప్రత్యామ్నాయ శక్తిగా రూపొందించాలి." అని చెప్పింది.

ఇప్పుడు శ్రీ నంబూద్రిపాద్ గూడా ఈ ప్రకటనచేయటం చాలా సముచితంగానే వుంది. కాంగ్రెస్ పరిపాలన దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ముంచింది. వివిధ వర్గాల ప్రజలు పోరాట రంగంలో దిగుతున్నారు. అభివృద్ధి నిరోధక వర్గాలు ఈ ప్రజా ఉద్యమాలను పెడ మార్గాన మరల్చి విచ్ఛిన్నం చేయాలనే కుట్రలు పన్నుతున్నారు. ప్రభుత్వం తన నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజా ఉద్యమాలను అణచటంలో వినియోగిస్తోంది. అపతంత్రాలు, సర్వత్రా నిరసనకు గురియైన గవర్నరు ధర్మవీరను మొండిపట్టుతో ఆ రాష్ట్రంలోనే వుంచి రాజ్యాంగ చిక్కులు కలిగిస్తోంది.

ఈ సమయంలో దేశ వ్యాపితంగా ప్రజల హక్కుల రక్షణకు, రాష్ట్రాల్లోని ఐక్య సంఘటన ప్రభుత్వాల రక్షణకు అఖిలభారత స్థాయికి పోరాటాన్ని విస్తరింపజేయటం ఎంతైనా అవసరం.

కాని ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయవలసి వుంది.

ఐక్య ప్రజా పోరాటాలు జాతీయ స్థాయిలో జరగాలి. వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణానికి పూనుకోవాలి. ఈ సంఘటనకు ప్రజాతంత్ర కార్యక్రమం ప్రాతిపదికగా వుండాలి.

ఈ విషయంలో శ్రీ నంబూద్రిపాద్ గూడా ఇటీవల బ్లిట్జ్ వారపత్రికతో నెరపిన గోష్ఠిలో స్పష్టంగానే చెప్పారు.

"భారతదేశంలో నేటి రాజకీయ శక్తుల పొందికలో అప్రతిష్ట పాలైన కాంగ్రెసు పరిపాలనకు ప్రత్యామ్నాయంగా రాగలవి అభ్యుదయ పార్టీలతో గూడిన సూత్రబద్ధమైన మిశ్రమ ప్రభుత్వాలు మాత్రమే" నన్నారు.

"సామ్రాజ్యవాద వ్యతిరేకత, దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులపై వ్యతిరేకత ప్రాతిపదికగా కలిసివచ్చే అభ్యుదయ రాజకీయ శక్తులందరు సమైక్యతకొరకు కృషిచేయాలి" అన్నారు.

1966 జూన్‌లో తిరుపతిలో జరిగిన మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో చేసిన ఈ తీర్మానం ఒకసారి పరిశీలించుకోవలసి వుంటుంది.

"ప్రతిపక్షాల ఓట్లు చీలిపోకుండా వుండేందుకుగాను, సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాల్లో కాంగ్రెసును ఓడించేందుకుగాను ప్రతిపక్ష పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనుటకు పార్టీ మొత్తంమీద కృషిసల్పుతుంది".

"ప్రత్యేకించి కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ప్రధాన ప్రతిపక్ష శక్తిగావున్న రాష్ట్రాలలో, కాంగ్రెసు పార్టీని ఓడించే అవకాశంవున్న రాష్ట్రాలలో కమ్యూనిస్టు వ్యతిరేకతను విడనాడేందుకూ, భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)తో కలిసి కాంగ్రెసు వ్యతిరేకంగా పోరాడేందుకు యిష్టపడే పార్టీలతో ఎన్నికల ఒప్పందాలు చేసుకునేందుకు ప్రత్యేకించి కృషిసాగిస్తుంది".

ఈ తీర్మానంలో ఐక్యసంఘటన నిర్మాణం గురించిగాని, దానికి ఒక కార్యక్రమ ప్రాతిపదిక గురించిగాని, ఈ ఐక్యసంఘటనయొక్క స్వభావాన్ని గురించిగాని ఏమీ చెప్పకపోవటం దీనిలోని ప్రధాన లోపం. 1964 లో కేరళ ఎన్నికల విషయమై వారి పార్టీ తీర్మానం గూడా ఈ ధోరణిలోనే నడిచింది.

1967 ఎన్నికల ముందూ, ఎన్నికల సందర్భంలోనూ జరిగినట్లు మార్క్సిస్టుపార్టీ ఎన్నికల ఎత్తుగడలు కాంగ్రెసేతర పార్టీలతో [illegible] కాని సర్దుబాట్లకే పరిమితం గాకుండా ఈసారి [illegible] పాద చెప్పిన సూత్రబద్ధమైన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా గలిగివున్నట్లయితే నేటి పరిస్థితి మరొక విధంగా వుండేది. నేటికైనా ఈ వైఖరి [illegible] హర్షణీయం.

ఆంధ్రప్రదేశ్ కుటుంబకలహానికి కారణం-2

శ్రీ చంద్ర రాజేశ్వరరావు

ఈ ఉభయ ప్రాంత నాయకులమధ్య ఒప్పందంలో తెలంగాణా మిగులు నిధులను తెలంగాణా అభివృద్ధికే ఖర్చుచేయాలి అనే మొదటి అంశం ఏమీ నీతిసీమం లేకుండా ఉల్లంఘింపబడ్డది. రాష్ట్ర ప్రభుత్వం 1968 69 బడ్జెటులో మిగులుగా చూపిన 45 కోట్ల 20 లక్షల రోపాయల మొత్తంలో నుంచి 39 కోట్ల 55 లక్షల రూపాయల మొత్తాన్ని ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుచేసింది. అదే సమయంలో తెలంగాణా ప్రాంతానికే సంపూర్ణంగా ఉపయోగపడుతుందని ఒకే ఒక భారీ నీటిపారుదల ప్రాజెక్టయిన పోచంపాడు ప్రాజెక్టును 1964 లోనే ఎణాళికా సంఘంయొక్క అనుమతి లభించినప్పటికీ దాని పని మాత్రం నిధుల కొరత పేరుతో నత్తనడక నడుస్తున్నది తెలంగాణా మిగులు నిధులను ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఉపయోగించి యున్నట్లయితే అది యీ పాటికి పూర్తయి ఉండేది.

మరో ముఖ్యమైన ఉదాహరణ: తెలంగాణా ప్రాంతంతటా మోట బావులు చాలా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ విస్తరించి యీ మోటబావులన్నిటికీ ఎలెక్ట్రిసిటీ సప్లయిచేసి ఉన్నట్లయితే, వ్యవసాయోత్పత్తి యెంతో పెరిగిపోయేది. తెలంగాణా రైతులకెంతో మేలు కలిగేది. తెలంగాణా రైతులు యెంతో వ్యయ ప్రయాసలకోర్చి మోటలు, ఏతములూ, గూడలూ లాంటి పాతకాలపు సాధన సహాయంతోనే నీరు కట్టుకుంటూ ఒకే పొలములో రెండు మూడు వరిపంటలు పండిస్తున్నారు అని పై ప్రాంతంవాళ్ళు తెలుసుకుంటే ఆశ్చర్య పడతారు రైతులు ఎలెక్ట్రిసిటీ కావాలని గోడు పెడ్తున్నారు. కాని చేసింది స్వల్పం. ఎందుకూ అంటే డబ్బు కొరతన్నారు. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణమూ, గ్రామీణప్రాంత విద్యుదీకరణా తెలంగాణా రైతాంగానికి యెంతో సహాయపడతాయి.

తెలంగాణా ప్రాంతీయుల మనస్తాపానికి రెండవ కారణం ఉపాధి కల్పన ఉద్యోగ నియామకాలకు సంబంధించినది. మొదటి రోజుల్లో తెలంగాణాను కోల్పోయిన ఉద్యోగాలన్నిటికీ సరిపడినంతగా ఉద్యోగార్హతగల అభ్యర్థులు లేకపోవడం నిజమే. కాని గడిచిన పదహేనేళ్ళలో అనేక కళాశాలలూ, హైస్కూళ్ళూ స్థాపింపబడ్డవి. ఉద్యోగార్హతలు కలిగిన అభ్యర్థు లెంతోమంది తెలంగాణా ప్రాంతీయులనుంచి తయారై ఉంటారు కాని ఏదో ఒకసాకుతో "భర్త తెలంగాణాలో ఉద్యోగి, కాబట్టి భార్యకు కూడా తెలంగాణాలోనే ఉద్యోగమివ్వాలి" లేదా "భార్య తెలంగాణాలో ఉద్యోగి కాబట్టి భర్తకూ అక్కడే ఉద్యోగమివ్వాలి" అనేలాంటి సాకులతో చాలమంది ఆంధ్రప్రాంతీయులకు తెలంగాణాలో ఉద్యోగాలు దూపబడినవి. గవర్నమెంటు సమాచారం ప్రకారమే తెలంగాణా అభ్యర్థుల హక్కులను త్రోసేసి ఆంధ్ర ప్రాంతీయులకు ఉద్యోగాలిచ్చిన కేసులు 1700 దాకా ఉన్నవి. ఇవికాక ఆంధ్ర ప్రాంతీయులు తామూ తెలంగాణా ప్రాంతీయులమేనని దొంగ 'మల్కీ' సర్టిఫికెట్లు సంపాదించుకుని తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వోద్యోగాలు పొందిన వాళ్ళు చాలామంది వున్నారు.

ఇకపు రాష్ట్ర కేంద్ర సర్వీసుల్లోనూ, ఉన్నత శ్రేణి ఉద్యోగాల్లోనూ అదనంగా ఉన్న ఉద్యోగుల్ని నియమించటం చేయడంలోనూ, ప్రభుత్వ గృహాలు కేటాయించడంలోనూ ఇలా యింకా అనేక విషయాల్లో తెలంగాణా ప్రాంతీయులకు అన్యాయం జరుగుతూ ఉన్నది.

ఉపముఖ్యమంత్రి పదవి

ఒడంబడికలో మరో ముఖ్యమైన అంశం రాష్ట్ర మంత్రివర్గ సంకలనం, రాష్ట్రప్రభుత్వ కేబినెట్‌ను నిర్మించడంలోనూ, పరిపాలనా శాఖలు కేటాయించడంలోనూ, ఒడంబడికలో నిర్దేశించిన నిష్పత్తిని పాటించిన మాట నిజమే. కాని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పదవులను కేటాయించడంలో మాత్రం ఒడంబడికను ఖచ్చితంగా పాటించలేదని చెప్పాలి. మొదట్లో ఒక తెలంగాణా వ్యక్తికి ఉప ముఖ్యమంత్రి పదవి యివ్వడం జరిగింది. కాని తరువాత ఈ పదవిని భర్తీ చేయకుండా సాచివేతతో పూర్తిగా పదవీవియోగపడ్డది. ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డప్పటినుంచీ వచ్చిన ముగ్గురు ముఖ్యమంత్రులూ ఆంధ్రప్రాంతీయులే తెలంగాణా ప్రాంతమని కొక్కనికి ముఖ్యమంత్రి పదవి దక్కలేదు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ లాంటి ఉన్నత పదవులు కూడా. ఒక్కసారికి మాత్రం స్వల్పకాలికంగా తెలంగాణా ప్రాంతీయుడు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవిని పనిచేశాడు. ఇవికూడా అంత ప్రధానమైనవి కాకపోయినా తెలంగాణా ప్రాంతీయ విద్యాధికుల్లో న్యూనతా భావానికీ, మనోవ్యథకూ కారణమైన విషయమే.

ఇంతా చెప్తూంటే సకలప్రాంత సమీకృతమైన సమగ్ర ఆంధ్రరాష్ట్రం యేర్పడ్డందువల్ల తెలంగాణా కేమీ మేలు జరగలేదంటున్నామని అర్థం చేసుకోకూడదు

20 జిల్లాలకు కేంద్రంగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణంగా హైదరాబాదు నగరం విస్తృతంగా పెరిగిపోయింది. వ్యాపార సంస్థలూ, సినిమా థియేటర్లూ, చిన్న పరిశ్రమదారులూ, వ్యవసాయ నిపుణత గలిగిన రైతులూ చాలమంది హైదరాబాదు నగరానికీ, తత్సమీప ప్రాంతాలకూ వలసవచ్చి స్థిరపడ్డారు. సినిమా స్టూడియోలనూ, ద్రాక్షతోటలనూ, చిన్నచిన్న పరిశ్రమలనూ స్థాపించి నగరానికి నూతన జీవనమునూ, మాతన శోభనూ చేకూర్చారు.

రాష్ట్రేతర ప్రాంతాలనుంచి కళాకారులూ, విద్యా వేధనస్వంపన్నులూ అనేకమంది నగరానికాకర్షింపబడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణం తరువాత కీలకమైన ప్రభుత్వ రంగ పరిశ్రమలు కూడా కొద్దిగా స్థాపించ బడ్డాయి హైదరాబాదు నగరం ఆంధ్ర ప్రజలందరికీ రాజకీయ కేంద్రంగానే కాక, సాంస్కృతిక కేంద్రంగాను పారిశ్రామిక కేంద్రంగాను అభివృద్ధి అయింది. ప్రజలందరికీ ప్రజలు తమ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా తమవి యని చెప్పుకోతగిన రాజకీయ, పారిశ్రామిక, సాంస్కృతిక కేంద్రం స్థాపించుకోగలిగారు. ఇలాటి కేంద్రం లేకపోవడంవల్ల ఆంధ్రుల సర్వతోముఖ వికాసం ఇంతవరకూ అరికట్టబడ్డది.

వలసవెళ్ళిన రైతులు

ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి చెందిన నాలుగైదు జిల్లాలనుండి సామాన్య రైతులు కూడా తమ ఉన్న కొద్దిపాటి భూములనూ, ఇళ్ళనూ, ఉన్న సర్వస్వమూ అమ్ముకుని మైసూరు ఒరిస్సా, రాష్ట్రాల్లోనూ, రాయలసీమలోనూ కొత్తగా ప్రాజెక్టులుకట్టిన ప్రాంతాలకు వలసవెళ్ళారు. అట్లాగే అలాంటి రైతులు తెలంగాణా ప్రాంతానికి నూడా వలసవచ్చారు. ఇలా వలసరావడం నిజానికి ఆంధ్రప్రదేశ్ యేర్పడటానికి చాలా ముందు నుంచే ప్రారంభమైనప్పటికీ. ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డ తరవాత ఇంకా ఎక్కువైంది. వలస వచ్చిన తరవాత యీ రైతుల పరిస్థితి కొంత బాగుపడ్డది. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయమైనంత స్థాయిలో పారిశ్రామికీకరణ జరగనియక పోయినప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ భాషా ప్రయుక్త రాష్ట్రం యేర్పడ్డంవల్ల మొత్తం ఆంధ్రప్రజలందరూ ఇరు ప్రాంతాలవారూ కూడా మేలు పొందారు. కాని పైన పేర్కొన్న ఒడంబడికను అమలు చేయనందువల్లనూ తత్ఫలితంగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలవారిమధ్య వైమనస్యమూ ఆందోళనకమైన స్పర్థా ఏర్పడ్డంవల్లనూ తప్పితే ఆంధ్ర ప్రజల భావ సమైక్యత సమరసంగా జరిగిపోయేది. కాంగ్రెసు ప్రభుత్వంయొక్క ప్రజా వ్యతిరేక విధానాలవల్ల ప్రజల జీవిత పరిస్థితులు నానాటి అధ్వాన్నమై, పుట్టిన అసంతృప్తిని ఏకీకృతం చేసి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటంగా రూపొందించడం సాధ్యపడేది.

ఈ దురదృష్టకరమైన పరిస్థితి మంత్రివర్గంలో కోటు దొరకని కొంతమంది తెలంగాణా నాయకులు తమ స్వార్థప్రయోజనాల కుపయోగించుకున్నారు.

(సశేషం)

యజమానుల నజరానాలకు లోబడిన ఖమ్మం లేబర్ ఇన్‌స్పెక్టర్: తక్షణమే ఆయనబదిలీకై కార్మికుల ఆందోళన

ఖమ్మం, మార్చి 7

ఖమ్మంలో నియమించబడిన అసిస్టెంటు లేబరు ఇన్‌స్పెక్టరు యజమానులకు లోబడినకారణంగా ఇచ్చట కార్మికులకు ఏమాత్రం న్యాయం కలుగడంలేదని. ఇతన్ని ఇచ్చటి నుండి తక్షణం బదిలీచేయాలని పై అధికారులకు విజ్ఞప్తి చేస్తూ కార్మికులు ఆందోళన గావిస్తున్నారు.

వీరు ఖమ్మంలో వుండి కూడా దట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న షాపు యజమానులనుగాని, హోటల్ యజమానులనుగాని మందలించడని. ఏమాత్రం పర్యవేక్షణ అంటూ లేదని. ఎన్నడైనా వస్తే యజమానులు యిస్తున్న నజరానాలతో వెళ్ళిపోతూ వుంటాడని, ఇతనివల్ల కార్మికులకు ఎమాత్రం లాభం చేకూరదని చెపుతున్నారు. యజమాని అన్యాయానికి గురైన కార్మికుడెవరైనా లేబర్ ఇన్‌స్పెక్టరుకు చెప్పుకుందామని ఆఫీసుకు వెళ్ళాలంటే వారికి తమ ఆఫీసుకు వచ్చే అలవాటు చాలా అరుదని, ఎల్లప్పుడూ తన యింటివద్దనే వుంటాడని, అప్పటికే మా మాట్లు కూడా వెపుతుంటాయని కార్మికులు తెల్పుతున్నారు.

ఏదైనా కార్మికుని దరఖాస్తు పరిశీలించాల్సి వస్తే కార్మికునికి అన్యాయం గావించిన యజమాన్ని పిలిపించి పరిష్కరించే దానికి బదులుగా, అతనివద్దకే కార్మికుడిని తీసుకెళ్ళడం ఫలితంగా అన్యాయానికి గురైన కార్మికుడు దుర్బలులకు కూడా లోనవాల్సి వస్తుంది.

కార్మికులకు దక్షిణకారం కలిగే రాయితీలను సహితం కలిగించలేని యీ లేబర్ ఇన్‌స్పెక్టరు వుండం నిరర్థకమని. కార్మికులకు చాలా నష్టదాయకమని. వారి నిర్బంధం నుండి వెంటనే బదిలీ చేయాలని స్థానిక కార్మికులు కోరుతున్నారు. (వి. వి.)

ఈ నెల 7,8 తేదీల్లో నిరాహార దీక్ష

సాలూరు ప్రాథమిక ఉపాధ్యాయ సంఘనిర్ణయం

సాలూరు, మార్చి 7

తమ సమస్యల సాధనకై ఈ నెల 7, 8 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు నిరాహారదీక్ష జరపుటకై సాలూరు పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం నిర్ణయించుకొన్నది.

తమ సమస్యలను తెలియజేస్తూ, యిలాంటి అవాంతర పరిస్థితులు కలుగకుండా తక్షణం సమస్యా పరిష్కారానికి పూనుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, పంచాయతీ సమితి అధ్యక్షునికి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారికి, పంచాయతీ సమితి సభ్యులకు వినతి పత్రాలు సమర్పించారు.

రాయదుర్గం మున్సిపల్ ప్రాథమికోపాధ్యాయ సంఘం నిర్ణయం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సరయిన సమాధానాలివ్వనందున ఈ నెల 6 న నిరసన తెలుపుతూనూ, 7, 8 తేదీలలో నిరాహారదీక్ష చేయుటకు రాయదుర్గం మున్సిపల్ ప్రాథమికోపాధ్యాయ సంఘం నిర్ణయించుకున్నది.

ఈ ఉద్యమాన్ని అన్ని రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు ఇలపరి సహకరించాలని యీ సంఘం విజ్ఞప్తి చేసింది.

మాచవరంలో ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం

విజయవాడ మార్చి 7

విజయవాడ మాచవరంలో ఈనెల 2 వ తేదీన ఎన్. టి. రామారావు అభిమాన సంఘానికి విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ యు. వి. పాండురంగారావు ప్రారంభోత్సవము చేశారు.

లేఖ

తోట్లవల్లూరు రోడ్డు దుస్థితి

ఆర్యా!

కృష్ణానదీతీరాన తోట్లవల్లూరు గ్రామంలో దాదాపు 10 000 జనాభా వున్నది. ఇక్కడ నుండి 5 మైళ్ళు నిడివితో ఉయ్యూరునకు రోడు గలదు. ప్రస్తుతం ఈ రోడ్డు దుస్థితి చెప్పనలవిగాని స్థితిలో వున్నది. తోట్లవల్లూరు నుండి, ఉయ్యూరు ఎగుమతి అవుతుంది విజయవాడనుండి యిక్కడికి, బస్సు రూటు కలదు. వీటితోబాటు చెఱకు సీజనులో 10 గ్రామముల చెఱకు ఈ రోడ్డుపై వెళ్ళవలసియున్నది. ఈ రోడ్డు దాదాపు లేదేపోయి. గోతులతో వుండుటచేత ప్రయాణం చేయువారికి మిక్కిలి కష్టంగావున్నది. ఈ పరిస్థితుల వలన ఆర్. టి. సి. వారు గత రెండు నెలల నుండి, బస్సులు నడపటం విరమించేశారు. కనుక ఈ గ్రామస్థులు అనేక కష్టములకు గురి కావలసి వస్తున్నది. నిత్యము కోర్టులకు ఆఫీసులకు, ఇతర పనుల నిమిత్తం వెళ్ళవలసిన వారు కడు యిబ్బందులకు గురికావలసి వస్తున్నది. ఈ రోడ్డును గురించి ఉయ్యూరు, కంకిపాడు సమితుల నుండి జిల్లా డెవలప్ మెంటు బోర్డునకు సిఫారసు చేసినట్లు తెలియచున్నది. కనుక ప్రభుత్వము వెంటనే తగువర్య గైకొనాలని రోడ్డుకు సరియైన రూపం కలిగింప వలసినదిగా కోరుతున్నాను.

ఇట్లు
యర్రగుంట భాస్కరరావు
తోట్లవల్లూరు.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మైకా లీజు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఈనెల 9 వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరుజిల్లా పైదాపురం జిల్లా పరిషత్ జి. ఎ. ఎన్. నాయుడు స్కూలులో జరుగుతుంది.

* * *

విజయవాడ విశ్వయువమిషన్ 4 వ గీతా జ్ఞాన యజ్ఞ- శ్రీ స్వామి దయానంద మహారాజ్ ఆధ్వర్యాన ఈ నెల 3 నుండి 20 వ తేదీ వరకు నిర్వహింపబడతాయి.

* * *

తూర్పు గోదావరిజిల్లా యువజనసంఘం వర్కింగ్ కమిటీ సమావేశం ఈ నెల 9 వ తేదీ ఉదయం 9 గంటలకు రాజమండ్రిలోని మినర్వాటాకీసు ప్రక్కనున్న ఆఫీసులో జరుగుతుంది.

* * *

వరంగల్ తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం ఈ నెల 10 వ తేదీన ఉదయం 9 గంటలనుండి జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 10 వ తేదీ ఉదయం 9 గంటలకు ఉస్సులపాడు గ్రామంలో జరుగుతుంది.

68ఏప్రియల్ నుండిరావాల్సిన బకాయీలువెంటనేచెల్లించాలి

జిల్లాపరిషత్ ఛైర్మన్‌ను కోరుతూ కడప జిల్లా టీచర్సు గిల్డు తీర్మానం

కడప, మార్చి 7

1968వ సంవత్సరం ఏప్రియల్ నెలనుండి ఉపాధ్యాయులకు రావలసిన అన్నిరకాల బకాయీలను వెంటనే మంజూరు చేయాల్సిందిగా జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను కోరుతూ కడపజిల్లా టీచర్సుగిల్డు కార్యవర్గం తీర్మానించింది.

కడపజిల్లా టీచర్స్ గిల్డు కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 28 వ తేదీన గిల్డు అధ్యక్షులు శ్రీ కొండారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ డ్రాంటి హైస్కూల్లో జరిగింది. సమావేశానికి జమ్మలమడుగు తాలూకా గిల్డు అధ్యక్షులు శ్రీ టి. రాఘవస్వామి, బద్వేలు తాలూకా గిల్డు ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణయ్య, కార్యదర్శి శ్రీ వెంకట సుబ్బయ్య, ప్రొద్దుటూరు పట్టణ గిల్డు అధ్యక్షులు శ్రీ గంగాధరరావు, కడప పట్టణ గిల్డు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ నాగేంద్రపసు, శ్రీ ఓబయ్య, మరియు శ్రీ టి. నారాయణరెడ్డి శ్రీ గోవిందరెడ్డి శ్రీ సుబ్బన్న, శ్రీ బి.కె. శ్రీ వి వెంకటరెడ్డి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి శ్రీ గోవిందరెడ్డి హాజరయ్యారు.

సహాయ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి కార్యదర్శి నివేదికను, జమా ఖర్చులను ప్రవేశపెట్టారు, చర్చల అనంతరము అమోదింపబడినది.

తర్వాత ఉపాధ్యాయ నిర్మాతలలో ముఖ్యులు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య, అన్నా దురై, పర్వే ఉద్యోగి ఎస్. వి. రంగారావుల మృతిపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు.

ఆంధ్ర ప్రజల మధ్య భావసమైక్యత పెంపొందియట్లు అందరి కర్తవ్యమని, రాష్ట్రములో అన్ని ప్రాంతాల్లో గల విద్యార్థులు ఉపాధ్యాయులు, మేధావులు భావసమైక్యతా వ్యాప్తికి కృషి చేయాలని, యువకులు విద్యా- ఉద్యోగ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్రములో శాంతి భద్రతలు నెలకొనడానికి ప్రభుత్వ పెద్దలు, ప్రజలు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తు మరో తీర్మానం చేశారు.

మరికొన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

ఎలమంచిలి గ్రామ హరిజనపేట పట్ల అధికారుల అశ్రద్ధ

నర్సాపురం, మార్చి 7

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ఎలమంచిలి గ్రామంలో హరిజన పేట అభివృద్ధికి అధికారులు ఏవిధమైన శ్రద్ధ చూపకపోవటవలన ఎంతో వెనుకబడివున్నది.

ఐదేండ్ల క్రితం ప్రభుత్వ స్థలంలో నిరుపేదలయిన హరిజనులు సుమారు 60ఇళ్ళు కట్టుకొని పట్టాల మంజూరుకోరుతూ ఎన్ని అర్జీలు పెట్టుకొన్నా ఇంతవరకు పట్టాలు యివ్వలేదు.

1968 అక్టోబరులో ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డిని ఆహ్వానించి తమ ఇబ్బందుల్ని మొరపెట్టుకొన్నారు.

సుమారు 8 ఏండ్ల క్రితం పంచాయితీవారు అన్నిపేటలకు కరెంటు వేశారు. కాని హరిజన పేటకు ఇంతవరకు కరెంటు సౌకర్యం ఏర్పాటుచేయలేదు ఊళ్ళోకి రావాలంటే రోడ్డు సౌకర్యంలేదు. పంచాయితీ వారికి ఎన్నిసార్లు మొరపెట్టుకొన్నా కనీసం ఇంతవరకు రోడ్డు ఏర్పాటు చేయలేదని తెలుస్తోంది.

లైబ్రరీ. రేడియో మొదలైన సౌకర్యాలు దూరంగా వారికే పుట్టాయిగాని హరిజన పేటకు మాత్రం లేవు. (వి.వి.)

ప్రత్యేక తెలంగాణా నినాదం

తెలుగు ప్రజల సంఘటిత శక్తికే 'నష్టదాయకం'

విచ్ఛిన్నకర శక్తుల దుష్ప్రభావానికి లోనుకావద్దని నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం విజ్ఞప్తి

నల్లగొండ, మార్చి 7

విచ్ఛిన్నకర శక్తులు లేవనెత్తుతున్న "ప్రత్యేక తెలంగాణా" నినాదం తెలుగు ప్రజల సంఘటిత శక్తికి, తెలుగుదేశ పురోభివృద్ధికే నష్టదాయకమనీ, వాటి దుష్ప్రభావానికి లోనుగాక, వేలాది అమరవీరుల ప్రాణాల త్యాగఫలితంగా ఏర్పడిన "విశాలాంధ్ర" సమైక్యతను సంరక్షించ వలసిందిగా తెలుగు ప్రజలకు నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి తన తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఈ సమితి సమావేశం ఫిబ్రవరి 24, 25 తేదీలలో శ్రీ మోటూరి సరంధామయ్య అధ్యక్షతన నల్లగొండలో జరిగింది. ప్రదేశ్ సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఈ సమావేశంలో పాల్గొని ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన సంక్షోభ పరిస్థితిని, దానికి ప్రత్యక్ష, పరోక్ష కారణాలను వివరించారు.

అనంతరం తెలంగాణ రక్షణలు, వాటిని అమలుపర్చుటలో గత 12 సంవత్సరాల నుండి కాంగ్రెసు ప్రభుత్వంచేస్తూ వచ్చిన ద్రోహం, వాటిని అమలు పర్చవలసిందిగా కోరుతూ తెలంగాణ విద్యార్థులతో ప్రారంభమైన ఉద్యమం, దాని పరిణామక్రమాన్ని సమావేశం కూలంకషంగా పరిశీలించి ఈ తీర్మానాన్ని విడుదల చేసింది

తీర్మానంలో యిలా వుంది:

దూస్వామ్య పెట్టుబడిదారి దోపిడీవర్గ ప్రతినిధులుగా తయారైన కాంగ్రెసువారి పాలనలో తెలుగుప్రజల ఆశలు అడియాశలై పోయినవి. పై పెచ్చు వారి అధికార దాహం స్వార్థ ప్రయోజనాల, ముఠాతత్వం, తెలుగు ప్రజలలో తీవ్రమైన అసంతృప్తిని రేకెత్తించి చివరకు తెలుగు జాతిలో చేర్పాటు ధోరణులు ప్రాంతీయ వైషమ్యాలు సృష్టించే జాతి ద్రోహులకు నిలయంగా తయారై పోయింది ఈ కాంగ్రెసు; దాని ప్రభుత్వం.

తెలంగాణ రక్షణలు

తెలంగాణా రక్షణలను అమలు పర్చుటలో ప్రభుత్వం చేసిన ద్రోహం, ప్రదర్శించిన నిర్లక్ష్యమే నేడు తెలుగు దేశంలో ఏర్పడిన అశాంతికి, చేర్పాటు ధోరణులు రేకెత్తడానికి మూలకారణం.

జాతి విచ్ఛిన్నకర శక్తుల దుష్టపాత్ర

కాంగ్రెసు ప్రభుత్వ అవినీతి, అసమర్థతను వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణా ప్రజల న్యాయ సమ్మతమైన ఆందోళనోద్యమాన్ని కాంగ్రెసులోని కొన్ని స్వార్థపర వర్గాలు. జాతి విచ్ఛిన్నకర శక్తులు తమ స్వప్రయోజనాలను నెరవేర్చుకొనుటకు అనుగుణంగా తీసుకున్నారు. అదుష్ట శక్తులన్నీ ఉద్యమంలో ప్రవేశించి "ప్రత్యేక తెలంగాణా" నినాదాన్ని లేవనెత్తి విద్యార్థులను, ప్రజలలోను ప్రాంతీయ విద్వేషాల

అపోలో-9 యాత్రికునిచే అంతరిక్షంలో నడక

కేప్‌కెన్నెడీ, మార్చి 6

అపోలో-9 లోని అంతరిక్ష యాత్రికులు రస్సెల్ నేడు రోదసి నౌక నుంచి బయటికి వచ్చి అంతరిక్షంలో కొంతసేపు నడిచారు. అంతరిక్షంలో ఇంతవరకు నడిచినవారిలో ఈయని పదవ వ్యక్తి.

ఇంతకుముందు అంతరిక్షంలో నడిచిన వారికి ప్రాణవాయువు రోదసి నౌకలోంచి గొట్టంద్వారా సప్లయి అవుతుండేది. కాని ఈ సారి ప్రాణవాయువు సిలెండర్‌ను రస్సెల్ తనతోనే తీసికెళ్ళారు.

రస్సెల్ మొత్తం 37 నిముషాల 30 సెకండ్లు అంతరిక్ష నౌకబయట అంతరిక్షంలో వున్నారు. మొదట నిర్ణయించిన కార్యక్రమం ప్రకారంరస్సెల్ మొత్తం 2 గంటలు నడవాలి. నిన్న రస్సెల్ ఆస్వస్థతకు గురయినందున ఈ వ్యవధిని తగ్గించారు.

కమాండ్ మాడ్యూల్ నుంచి చంద్రశకటంలోకి అంతరిక్ష యాత్రికులు మారుతుండగా తీసిన చిత్రాలను అమెరికా పౌరులు నేడు టెలివిజన్‌లో తిలకించారు.

అంతరిక్ష నౌకనుంచి బయటికి వచ్చేటప్పుడు ఒకకొసను నౌకకుకట్టిన నైలాను తాడు రెండోదివరను తన నడుముకు కట్టుకున్నారు.

రేడియేషన్ ప్రభావంనుంచి రక్షణకు వీలుగా 80 పౌన్లకుపైన్న ప్రత్యేకరకం దుస్తులను కవచాన్ని రస్సెల్ ధరించాడు. మొత్తం నాల్గుగంటలకు సరిపడ ప్రాణవాయువును తనలో వుంచుకున్నాడు. భూమికి సుమారు 12 మైళ్ళ ఎత్తున ఈ విన్యాసం జరిగింది.

రస్సెల్ నౌకనుంచి బయటికి రాగానే "ఓహో ఏమి అని ఉద్వేగంతోకేకలు వేశారు. ఆ రోదసి నౌక పెలుపల అంతరిక్షంలో తేలుతున్న రస్సెల్ పొట్లాలను నౌకలోని ఇనుపపుట్టి. యాత్రికులు తీశారు.

సోవియట్‌చేఒకేరోజు రెండుఅంతరిక్షనౌకలు

మాస్కో, మార్చి 6

నిన్న ఒక్కరోజునే సోవియట్ యూనియన్ రెండు అంతరిక్ష నౌకలను ప్రయోగించింది.

వీటి కక్షల విషయంలో ఒకదానికి మరోదానికి చాలా తేడా వుందని తెలుస్తోంది.

సింహళంలో దేవునిపేరుతో ఇద్దరు బాలురబలి

కొలంబో, మార్చి 6

నవాదురాలోని ఒక బొద్దదేవాలయానికి సమీపంలో కనిపించిన ఇద్దరుబాలల శవాలు. దేవునికి బలి యివ్వబడినవని పోలీసులు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆ పిల్లల మరణం విషయమై పోలీసులు పరిశీలన జరుపుతున్నారు.

సింహళానికి సుమారు 10 మైళ్ళలో సముద్ర తీరాన ఏనాదురా పట్టణం వుంది. తనిపోయిన బాలుర వయస్సు ఒకరికి 10సంవత్సరాలు. మరొకనికి 17 సంవత్సరాలు వుంటుంది. ఒక ప్రవాహంలో తేలుతూ వుండగా వారి కళేబరాలు కనిపించాయి.

చైనా కార్యాలయం ముందు జరిగిన ప్రదర్శనలపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 6

చైనా రాయబార కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు జరిపిన టిబెట్ కాంతి శీకులపై చైనా నిరసన తెలుపక ముందే పట్టరిత్యా చర్యలు తీసుకోవడం ప్రారంభించబడ్డాయని నేడు రాజ్యసభలో విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

వీత్నాంగ్ దాడుల్లో 453 మంది అమెరికన్ల మృతి

సైగాన్, మార్చి 6

దక్షిణ వియత్నాంలో గత వారం జరిగిన వీత్నాంగ్‌దాడులలో 453 మంది అమెరికన్ సైనికులు చనిపోయారు. గత సంవత్సరం మే నెలలో జరిగిన దాడులలో ఒక వారంలో 562 మంది అమెరికన్లు చనిపోయారు.

మార్చి 1 వ తేదీతో అంతమైన వారంలో వియత్నాంగ్ దాడిలో 293 మంది అమెరికన్లు గాయపడినట్లు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులు 521 మంది చనిపోయారనీ, వీత్నాంగ్ సైనికులు 6,752 మంది చనిపోయినట్లు తెలిపారు.

వీత్నాంగ్ సైనికులు దేశవ్యాపితంగా అన్ని సైనిక స్థావరాలపైన రాకెట్లు మోర్టారులతో దాడులు జరిపారనీ, అందువల్ల మృతులసంఖ్య ఎక్కువగా వుందనీ అన్నారు.

ఒక ట్రాక్టర్ ట్రాలీ వల్ల కిందపడి కావలి దగ్గర ఆటోలో ప్రయాణం చేస్తున్న 32 మందిలో ఒకరు చనిపోయారు.

కలకత్తాయూనివర్శిటీ అధికారుల ఘెరావ్

కలకత్తా, మార్చి 6

కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. ఎన్. సేన్, రిజిస్ట్రార్, అసిస్టెంటు రిజిస్ట్రార్ మరో ఎనిమిదిమంది ప్రొఫెసర్లను విశ్వవిద్యాలయ ఆవరణలో 50 మంది విద్యార్థులు 16 గంటలకు పైగా ఘెరావ్ చేశారు.

ఈ ఘెరావ్ నిన్న మధ్యాహ్నంనుండి ప్రారంభమైంది. వారిని ఘెరావ్‌నుండి నేటి ఉదయం దాదాపు 15 మంది ప్రొఫెసర్లు వచ్చి విడిపించారు.

ఘెరావ్ చేసినవారు నక్సలైట్ విద్యార్థులని. యూనియన్ ఎన్నిక విషయంపై వీరు ఘెరావ్ చేశారనీ, స్వాగతోత్సవానికి రు. 16 చేలు ఖర్చు చేయాలని విద్యార్థి యూనియన్ తీసుకున్న నిర్ణయానికి వీరు సుముఖంగా లేరని ఉపాధ్యక్షులు తరువాత పి. టి. ఐ కు చెప్పారు.

నక్సలైట్ వర్గాల మూలంగా విద్యార్థి యూనియన్ ఎన్నికలు జరిపే అవకాశం లేనందువల్ల పాత యూనియన్ నాయకత్వాన్ని పొడిగిస్తూ నేడు తీర్మానం చేసిందని ఆయన అన్నారు.

భీమవరం వద్ద సైకిల్‌తో కారు ఢీ

ఒకరి మృతి

భీమవరం, మార్చి 6

ఇక్కడికి సమీపంలోని విస్సా కోటేరు వంతెన వద్ద నేటి ఉదయం చిన్న కారు సైకిల్‌తో ఢీకొన్న ఫలితంగా సైకిల్ ప్రయాణీకుడు ఒకరు మరణించారు. మరొకరి కాలు విరిగింది.

ప్రమాదం సంభవించిన వెంటనే కారు డ్రయివరు క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్చాడు. తరువాత ప్రమాదంలో గాయపడ్డ శ్రీ రామమూర్తి మరణించారు.

గాయపడ్డ మరొకరిపేరు శ్రీ పెనుమర్తి సూర్యనారాయణరాజు.

ప్రధానితో యుగోస్లావియా రాయబారి భేటీ

న్యూఢిల్లీ, మార్చి 6

భారతదేశంలోని యుగోస్లావియా రాయబారి డాక్టర్ స్లోబోడాన్ కొమర్ ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకుని ప్రపంచ సమస్యలపై యిష్టాగోష్ఠిగా చర్చించారు.

అర్ధగంటపాటు సాగిన సంభాషణలలో అలీన రాజ్యాల శిఖరాగ్ర సభనుగురించికూడా చర్చించి వుండవచ్చునని భావించబడుతోంది.

అమెరికా సైన్యాల తొలగింపుకై డిమాండ్

పారిస్ శాంతి సంప్రతింపుల్లో దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధిచే

పారిస్, మార్చి 6

వియత్నాం నుండి అమెరికా సైన్యాలను పూర్తిగా ఉపసంహరించాలనీ, సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వానికి, అమెరికా మద్దతుకు స్వస్తిచెప్పాలనీ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన నేడు తిరిగి డిమాండ్ చేసింది.

సైగాన్ ప్రభుత్వ స్థానంలో శాంతి మంత్రి వర్గాన్ని ఏర్పరచాలని పారిస్ సంప్రదింపుల్లో జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధి ట్రాన్ బూకియెమ్ ఏడవ శాంతి సమావేశంలో ప్రసంగిస్తూ నేడు డిమాండ్ చేశారు.

వియత్నాం రాజకీయ పరిష్కారానికి జాతీయ విముక్తి సంఘటన ఐదుఅంశాల దీర్ఘకాల కార్యక్రమం ఒక్కటే మార్గమని ఆయన తెలియజేశారు.

గత మంగళవారం వాషింగ్టన్ పత్రికాగోష్ఠిలో దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం దాడుల కొనసాగింపును సహించేదిలేదని నిక్సన్ చేసిన హెచ్చరిక, క్షీణపడటానికి దారితీసే దుర్మార్గమణదారులు చెప్పే మాటలే తన్న చేసుకొనని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాం విముక్తి దళాలకు, ప్రజలకు ఆత్మరక్షణ చేసుకునే పవిత్రమైన, అనుల్లంఘనీయమైన హక్కుగలదని ఆయన పునరుద్ఘాటిస్తూ, మోసపూరితమైన నిక్సన్ శాంతి కబుర్లను ఆయన ఖండించారు.

ఎరువుల పంపిణీలో సహకార సంస్థల అవకతవకలు

న్యూఢిల్లీ, మార్చి 6

కొన్ని సహకార సంఘాలు ఎరువులపంపకంలో తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నాయని ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ ఫిర్యాదుపై సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ విచారణ జరుపుతున్నారని నేడు లోక్‌సభలో సహకారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి దృవపరచారు.

లెక్కలు సరిగా లేవనీ, బోగస్ అమ్మకాలు రికార్డులలో వున్నాయనీ, ఎరువుల పంపకం విషయంలో యీ ఫిర్యాదులు వచ్చాయి.

ఢిల్లీలోని సహకార సంస్థలు కొంతమంది రాజకీయ నాయకుల గుత్తసొత్తు అయిపోయాయనీ, ఇటీవల జరిగిన అవకతవకలకు కాంగ్రెస్ అధ్యక్షుని పర్సనల్ అసిస్టెంట్‌కు సంబంధమున్నదని, వాటిపై విచారణజరిపేందుకు కేంద్ర గూఢచారిశాఖను ఆదేశిస్తారా అని శ్రీ కె. ఎన్. గుప్తా అడిగిన ప్రశ్నకు సహకార చట్టాలప్రకారం సహకార సంస్థలు పని చేస్తాయనీ, అందులో ఏమైనా లోపాలున్న పక్షంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

మురార్జీపై హక్కుల తీర్మానం నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 6

"ఒడెటు రహస్యాలు బయటపడ్డాయని, ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ బాలకృష్ణన్‌గుప్తా నేడు రాజ్యసభలో శ్రీ మురార్జీపై హక్కుల సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించి విఫలులైనారు.

హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వయొలెట్ అల్వా అనుమతి యివ్వలేదు.

ఒడెటు రహస్యాలు బయట పెట్టడువల్లనే కాసూర్ మార్కెట్టులో వర్కింగ్ అధ్యక్షుడైనందనీ శ్రీ రామనాథయ్యన్ (ఎస్. ఎస్. పి.) వాదించారు.

కచ్‌రాన్‌లో పాక్‌చే నూనె అన్వేషణ

న్యూఢిల్లీ, మార్చి 6

కచ్‌రాన్‌లోని కంజర్‌కోట ప్రాంతంలో నూనె అన్వేషణకు పాక్ త్రవ్వకాలను ప్రారంభించిందని కొన్నివార్తలు వచ్చాయనీ, ప్రభుత్వం వానిపై దర్యాప్తు సాగిస్తున్నదని నేడు రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

ఇటీవల ఒక పాక్ ముఠా 100 గేదెలను రాన్ ప్రాంతంనుండి తోలుకుపోయినట్లు ప్రభుత్వానికి సమాచారమేదీ అందలేదని ఆయన మరొకప్రశ్నకు సమాధానంచెప్పారు.

రాన్ ప్రాంతంలో వివాదాస్పదంగా వున్న మరో 22 ఎకరాల భూమిని గురించి చర్చించేందుకు పాక్ ప్రభుత్వం సమావేశం కావాలని కోరిందని తొలుత మంత్రి ఒక సావధాన తీర్మానానికి జవాబు చెప్పారు.

అవార్డు ప్రకారం సరిహద్దు గుర్తింపును పరిశీలించేందుకు ఉభయ దేశాల అధికారులు తరుచుగా సమావేశ మవుతున్నారనీ, అరవ నెంబరు కంట్రోలుస్తంభాన్ని ఎక్కడపాతాలి అనే విషయంపై ఏర్పడిన అభిప్రాయ భేదాలను తొలగించుకునేందుకు ఉభయ దేశాల ప్రతినిధుల సమావేశం మరొకటి జరుగాలని పాక్ సూచించిందని ఆయన చెప్పారు.

చిన్న రేవుల అభివృద్ధిపథకం

రాష్ట్రబోర్డులో చర్చ

హైదరాబాద్, మార్చి 6

కాకినాడ, మచిలీపట్నం, రేవులను అభివృద్ధి చెయ్యడానికి సంబంధించిన కార్యక్రమంపై ఆంధ్రప్రదేశ్ చిన్న రేవుల అభివృద్ధి బోర్డు సమావేశం గత మంగళవారం చర్చలు జరిపింది.

సమావేశానికి కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

251 లక్షలరూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన జరిగే పథకాల క్రింద కాకినాడ రేవును అభివృద్ధి చేస్తారు. 77.67 లక్షల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక క్రింద మచిలీపట్నం రేవును అభివృద్ధి చేస్తారు.

కాకినాడ రేవు 10 లక్షల టన్నులు, మచిలీపట్నం 5 లక్షల టన్నుల వస్తువులను రవాణా చేస్తాయి.

మొదట ఎరువులు దిగుమతి చేసుకుంటూ కృష్ణపట్నంవద్ద వ్యాపారాన్ని పునరుద్ధరించడాన్ని బోర్డు పరిశీలించడం మచిలీపట్నం రేవుద్వారా లక్ష టన్నులు, కృష్ణపట్నం రేవుద్వారా 50 000 టన్నులు ఎరువులు దిగుమతి చేయడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఆహార కార్పొరేషన్ కోరింది. 4.18 కోట్ల రూపాయలతో 9చేపలు పట్టే హార్బర్లు అభివృద్ధిచేసే విషయం కూడా చర్చించబడింది. రాష్ట్రంలో వాణిజ్య చేపలు పట్టే హార్బర్లు సమస్య అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం యిచ్చారు.

కాకినాడ, మచిలీపట్నంలాంటి చిన్న రేవులనుండి ముడి యినుము సరఫరాచేసే అవకాశం వున్న దృష్ట్యా సింగరేణి కాలరీస్ నుండి బొగ్గు ఎగుమతిచేసే అవకాశాన్ని చర్చించి సత్వరమే ఉన్నత స్థాయిలో చర్చలు జరుపాలని నిశ్చయించారు.

1969-70 సంవత్సరానికి మచిలీపట్నం రేవు అభివృద్ధికి రాష్ట్ర ప్రణాళికలో 10లక్షల రూపాయలు కేటాయించబడింది. కాకినాడ రేవుపద్ద కేంద్రం ఆధ్వర్యాన నిర్వహించబడే పథకాల క్రింద 36 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలని నిర్ణయించారు.

కృష్ణపట్నంవద్ద వర్షేపని మిగిలిపోయిన పథకాలపై 2 లక్షల రూపాయలు ఖర్చుచేయబడుతాయి.

రేవు అభివృద్ధి పనులు త్వరితగతిని నిర్వహించడానికి ప్రత్యేక మెరైన్ డివిజన్ ఏర్పాటు చేయబడుతుంది.

నేపాల్ ప్రభుత్వం ముగ్గురు డిప్యూటీలను విడుదలచేసింది. వీరంతా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టయ్యారు.

జాతీయ సమైక్యతకు కార్మిక సంఘాల కృత నిశ్చయం

న్యూఢిల్లీ, మార్చి 6

దేశ సమైక్యతకు ప్రజోద్యమాలను నిర్మించడంలో అగ్రగామిదళంగా పనిచేసే దుకార్మికసంస్థలతోకూడినఒకసంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర కార్మిక, ఉద్యోగ పునరావాసశాఖ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాతీ ఈ కమిటీకి అధ్యక్షులు.

శ్రీయుతులు అబిద్ ఆలీ, జి. రామసుబ్బం, వి. వి. గిరి, కాంతి సెహతా, యస్. వి. గిరి, మహేష్ దేశాయ్, మహమ్మద్ ఇస్మాయిల్, కె. టి. కె. తంగమణి, సి. కె. జోహ్రి, వి. యస్. దాలర్ మరియు కె. యం. త్రిపాఠి (కార్యదర్శి) సభ్యులుగా వుంటారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫార్సుల మేరకు కమిటీని నిర్మించడం జరిగింది.

కమిటీ యీ క్రింది సమస్యలు పరిశీలిస్తుంది:

1. జాతీయ సమైక్యతకు సత్యాల చేర్పు, సంఘాల పునర్నిర్మాణం; సమైక్యత నిలవలను పెంచడంలో ట్రేడ్ యూనియన్‌ల పాత్ర.

2. ప్రతి కార్మికునిలోను ఉద్యోగినొను సామాన్య పౌరసత్వాన్ని పెంపొందించుట. జాతీయైక్యత అభివృద్ధిలో భాగస్వామ్యము కార్మికునిగా, పౌరునిగా అంకితం చేయబడుట.

3. కార్మికులమధ్య సౌభ్రాతృత్వం, కార్మిక జాతీయతను కాపాడుట. హింసాత్మక చర్యలను ఖండించుట.

ఈ సంఘం పరిశీలించి సమైక్యతకు కృషి చేస్తుంది.

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన

సలహా సంఘాన్ని పంపాలని

హైదరాబాదు, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత సర్వీసుల విలీనం, గ్రేడులవారీగా సమష్టి జాబితాల తయారువల్ల ఉద్యోగులకు కలిగిన యిబ్బందులను పరిశీలించేందుకు కేంద్ర సలహా సంఘాన్ని పంపాలని కేంద్రాన్ని కోరుటకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

సర్వీసుల విలీనీకరణ, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మూలంగా ఇబ్బందులకు గురి అయినవారికి న్యాయం చేకూర్చే నిమిత్తం ప్రభుత్వాధికారులతో ఒక సలహా సంఘాన్ని నియమించాలని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలో వుంది.

తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న నాన్ ముల్కీలను బదిలీచేసే శంఖుతో ఆంధ్ర నేడు రోలగించుటకు సుప్రీంకోర్టు విధాన కలిగించినందువల్ల తక్షణమే రాష్ట్ర మంత్రి మండలి సమావేశమై ఈ నిర్ణయం చేసింది.

ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని ఉద్యోగులకు, గుర్తింపు పొందినయూనియన్లకు తెలుపాలనీ, సభ్యత్వ కార్యదర్శులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

తమతమ యిబ్బందులను తెలుపుకునేందుకు ఉద్యోగులకు వరిరోజుల సమయం యివ్వబడింది.

సాధ్యమైన పక్షంలో ఉద్యోగుల యిబ్బందులపై వ్యక్తంగా విచారణ జరపాలని కమిటీ ప్రభుత్వం కోరుతుందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

పాక్ విద్యార్థుల డిమాండ్ల అంగీకారానికై విజ్ఞప్తి

ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 6

దేశంలో ప్రశాంత వాతావరణ నెలకొల్పేందుకు గాను, అఖిలపక్ష విద్యార్థి కార్యాచరణ సంఘం ప్రతిపాదించిన 11 అంశాల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించి వలసిందిగా ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం నేడు పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసింది

లాహోర్‌లో ప్రారంభం అయిన ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది. ఒంటిగంటన్నరపాటు వర్షం జరిపిన అనంతరం ఈ సమావేశం ఒక తీర్మానంలో పై విజ్ఞప్తి చేసిందని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

తిరిగి శుక్రవారం ఉదయం సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశానికి రాజకీయవర్గాలు అధికతర ప్రాముఖ్యత యిస్తున్నాయని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

పాకిస్తాన్‌లో రాజ్యాంగ సంస్కరణలు తీసుకరావడానికి ఈ సమావేశం ఏకగ్రీవ సూత్రాన్ని తయారు చేయగలదని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

ఏకాభిప్రాయం

సోమవారం జరిగే అఖిలపక్ష సమావేశంలో ఏకాభిప్రాయం కుదరగలదని తాను భావిస్తున్నానని అవామీలీగ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ చెప్పారు.

ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ నేడు ప్రజాతంత్ర కార్యాచరణ సంఘ సమావేశానికి హాజరయ్యారు. ఆంతకుముందు ముజిబుర్ రహమాన్‌తో చర్చలు జరిపారు.

ఈ సమావేశం జరిగేముందు, బుధవారం రాత్రి వేరువేరుగా సంప్రదింపులు జరిపిన వివిధ పార్టీల నాయకులు లాంఛనపూర్వక చర్చలు జరిపారు.

శుక్రవారం జరిగే సమావేశంలో సాధారణ చర్చలు జరిపి, శనివారం జరిగే సమావేశంలో తమ చర్చకు తుదిరూపం ఇస్తారు.

అయూబ్‌ఖాన్ ఆయన అనుచరులతో చర్చలు జరిపేందుకు ప్రజాతంత్ర ప్రతినిధి వర్గం అదివారం రావల్పిండి వెళ్తుంది.

జమాయత్-ఎ-ఇస్లామీ అధ్యక్షుని అభిప్రాయం

సోమవారం జరిగే అఖిలపక్ష సమావేశంలో ఏ విషయాలపై చర్చలు జరుపాలో ప్రతిపక్షాలు చెల్లడించాయి.

జమాయత్-ఎ-ఇస్లామ్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ మౌలాలీ లాహోర్‌లో ప్రసంగిస్తూ ప్రస్తుత రాజ్యాంగ సంక్షోభాన్ని నివారించేందుకు ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం ఒక సూత్రాన్ని తయారు చేయగలదని అన్నారు.

6 అంశాల, విద్యార్థుల 11 అంశాల కార్యక్రమం ప్రాతిపదికపై రాజ్యాంగానికి సంబంధించి ఏర్పాట్లు చేయడానికి అఖిలపక్ష సమావేశంలో తగు చర్చలు తీసుకోవలసిందిగా తమ పార్టీ వర్కింగ్ కమిటీ తనకు అధికారం యిచ్చిందని అవామీలీగ్ పార్టీ నాయకులు షేక్ ముజిబుర్ రహమాన్ ప్రకటించారు.

(1.) ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ ఏర్పాటు చేయాలనీ, (2) రక్షణ విదేశీ వ్యవహారాలు మాత్రమే చూడడానికి ఫెడరల్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ, (3) ప్రత్యేక ఆర్థిక ద్రవ్యవిధానాలు ఏర్పాటు చేయాలనీ, (4) పన్ను విధించే అధికారం గల ఫెడరల్ ప్రభుత్వం ఉండాలనీ, (5) ఫెడరల్ రాష్ట్రాలకి ప్రత్యేక విదేశ వ్యాపార పద్ధతి ఏర్పాటు చేయాలనీ, (6) ప్రాంతీయ బలగాలు. (7) ప్రాంతీయ బలగాలు, పారామిలిటరీ సైన్యాలు నెలకొల్పే రాజ్యాంగ అధికారం రాష్ట్రాలకు వుండాలని ఈ అవామీ లీగ్ కోరుతున్నది.

రాజకీయ వ్యవస్థకు సంబంధించి అవామీ లీగ్‌పార్టీ కోర్కెలు. విద్యార్థుల 11 అంశాలలో వున్నాయి. అయితే అదనంగా ఈ విద్యార్థులు నెంబరు, నీటో అమెరికాతో వున్న బయిట సైనిక కూటముల నుండి వైదొలగాలని డిమాండ్ చేస్తున్నారు. తీవ్రతరమైన ఆర్థిక డిమాండ్లు, కొన్నిప్రాంతాల విభజన వారు కోరుతున్నారు.

భషానీ బహిష్కరణ

సోమవారం జరిగే అఖిలపక్ష సమావేశానికి తాము హాజరుకానని నేషనల్ అవామీపార్టీ నాయకులు భషానీ ప్రకటించారు.

రాజీనామాకు ప్రతిపక్ష పార్టీల నిర్ణయం

పాక్ జాతీయ అసెంబ్లీ సభ్యత్వాలకు

న్యూఢిల్లీ, మార్చి 6

అఖిలపక్ష పార్టీల విద్యార్థి కార్యాచరణ కమిటీ కోర్కెలను అంగీకరిస్తూ చర్చే మీ మూడవ లేదీలోగా తూర్పు, పశ్చిమ పాక్ జాతీయ అసెంబ్లీలలోని సభ్యత్వ ప్రతిపక్షపార్టీల సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా సమర్పించాలని నిర్ణయించారు.

మార్చి 8 వ తేదీలోగా పాక్ జాతీయ అసెంబ్లీలు, రాష్ట్రాల అసెంబ్లీలలోని బేసిక్ డెమోక్రాట్లు అంతా రాజీనామా చేయాలనీ, రాజీనామా చేయని పక్షంలో బలవంతంగా రాజీనామా చేయిస్తామని విద్యార్థి కార్యాచరణ కమిటీ అల్టిమేటమ్ యిచ్చింది.

పాక్‌లో 6 గురి మృతి

విద్యార్థి - పోలీసు ఘర్షణల్లో

రావల్పిండి, మార్చి 6

పాకిస్తాన్ వాయవ్య సరిహద్దులోవున్న దీర్ రాష్ట్రంలో పోలీసులకు విద్యార్థులకు జరిగిన సంఘర్షణలో 6గురు చనిపోయారనీ, అనేక మంది గాయపడ్డారనీ యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం పెషావర్‌శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మీర్‌బెహ్రాలాల్ చెప్పారు.

గత కొద్దిరోజులుగా జరుగుతున్న సంఘర్షణలో 8 జీపులు తగులబెట్ట బడినాయనీ అన్నారు.

ఒక ప్రభుత్వ ఉద్యోగి విద్యార్థి ప్రదర్శనపై జీపు తోలడంతో యీ ఘర్షణలు ప్రారంభం అయినాయని అనేకమంది పాఠశాల విద్యార్థులు గాయపడ్డారని అన్నారు.

కరాచీలో కాల్పులు ఇద్దరి మృతి

న్యూఢిల్లీ, మార్చి 6

కరాచీలోని ఒక ఆహార ఫ్యాక్టరీపై దాడిచేసిన గుంపును చెదరగొట్టేందుకు రక్షకభటులు కాల్పులు జరుపగా యిద్దరు మరణించారని పాక్ రేడియో నేడు ప్రసారం చేసింది.

మేనేజ్‌మెంటుపై ఖరికివిరసనగాకరాచీలోని కొన్ని మిల్లుపై వర్కర్లు దాడిచేసి నిప్పు పెట్టారనీ, ఆఫీసులోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని తెలియవచ్చింది.

ఈ ప్రాంతమంతా అధికారులు నిషేధాజ్ఞలు విధించారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు అధికారి ప్రకటించారు.

76 వేల టన్నుల జీడిపప్పు అదనంగా ఉత్పత్తి

మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6

పశుర్థ ప్రణాళికా కాలంలో జీడిపప్పు అదనపు ఉత్పత్తి లక్ష్యాన్ని 76000 టన్నులు, ఎగుమతి లక్ష్యాన్ని 80 వేల టన్నులకు నిర్ణయించినట్లు, నేడు లోక్ సభలో ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు.

కేంద్ర రంగంలో యీ కార్యక్రమంకు రు. 75 లక్షలు మొత్తం పెట్టుబడి పెట్టాలని శ్రీ ఎ. శ్రీధరన్ ప్రశ్నకు షిండే సమాధానంగా చెప్పారు.

పాకేజి పథకం ఏర్పాటుద్వారా ప్రస్తుతం వున్న తోటలలో ఉత్పత్తిని త్వరితం చేయడానికి ప్రాధాన్యత యివ్వబడుతుందనికూడా ఆయన చెప్పారు.

జీడితోటల పరిశ్రమ ఎదుర్కొన్న కష్టనష్టాలను తొలంచేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని శ్రీధరన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీడిపప్పు ఫ్యాక్టరీలను మూసివేయడం వల్ల లక్షలాది ప్రజలు నష్టపోతారనికూడా ఆయన చెప్పారు.

అవిశ్వాస తీర్మానం బలపర్చడానికి

డెమొక్రాటిక్ ఫ్రంట్ విముఖత

హైదరాబాద్, మార్చి 6

కొన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఒక నిర్ణయానికి వచ్చేందుకు అవసరమైన నాయకత్వం క్రింద వున్న శాసనసభా డెమొక్రటిక్ ఫ్రంట్ నేటి సాయంత్రం సమావేశమైంది.

అవిశ్వాస తీర్మానాన్ని బలపరచేకంటే శ్రీ అన్నన్న ప్రవేశపెట్టిన తీర్మానంపై కేంద్రీకరిస్తే మంచిదని 90 నిముషాలపాటు జరిగిన సమావేశం నిర్ణయించింది. శ్రీ అన్నన్న యీమధ్య జరిగిన అల్లర్లను ప్రభుత్వం అదుపులో పెట్టలేదని ఆరోపిస్తూ తీర్మానం వేరే పెట్టారు.

అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకునేలాగు మిగతా పార్టీలను నచ్చచెప్పటానికి శ్రీ అన్నన్న ఫ్రంటు నియమించింది.

అల్లర్లను విచారించే నిమిత్తం విస్తృత అధికారాలు కలిగిన ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిని నియమించాలని ఫ్రంటు కోరింది.

ఆంధ్రలో వున్న తెలంగాణా వారికి, తెలంగాణాలోవున్న ఆంధ్రులకు రక్షణ కల్పించాలని అల్లర్లలో నష్టపడిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని పురో తీర్మానంలో కోరారు.

తెలంగాణా కిచ్చిన హామీలను కాంగ్రెస్ అమలుజరపక పోవడం కాంగ్రెసు ప్రభుత్వం పనితీరు పట్ల అసంతృప్తి అని ఫ్రంటు అభిప్రాయపడింది. అందువల్ల అన్నిస్థానాలు చేయాలని ఫ్రంటు ప్రభుత్వాన్ని కోరింది.

ఢిల్లీ రేడియో కేంద్రం నుంచి వాణిజ్య ప్రసారాలు

న్యూఢిల్లీ, మార్చి 7

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం 1969 ఏప్రిల్ 1 వ తేదీ నుండి వాణిజ్య ప్రకటనలు ప్రసారం చేస్తుందని కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

వాణిజ్య ప్రకటనల ప్రసారాలను అమలు పరచడంద్వారా బొంబాయి, పూనా, నాగపూర్ కేంద్రాలు 1967 మార్చి 1 వ తేదీ నుండి 68 సెప్టెంబర్ 30 మధ్యకాలంలో 33, 13, 30 లక్షల రూపాయలు సంపాదించినట్లు శ్రీ సూరజ్‌ప్రసాద్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

గత అక్టోబరు 15 నుండి కలకత్తాకేంద్రం వాణిజ్య ప్రకటనలు ప్రసారం చేస్తున్నట్లు తెలియజేశారు ఢిల్లీ కేంద్రంనుండి 40 లక్షల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు.

మురార్జీ బడ్జెట్‌వల్ల అస్సాంలో పెట్రోల్ లీటర్ రు. 1.17 లకు పెరిగింది. బడ్జెట్‌కు పూర్వం ధర రు. 1 10 లు.

గ్రామీణ పరపతి సౌకర్యాలపై చర్చ

రాజ్యసభ అధ్యక్షుని నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 7

గ్రామీణ పరపతి సౌకర్యాల విషయమై పత్యులు అడిగిన ప్రశ్నలకు రాజ్యసభలో మంత్రులు యిచ

వ్యవసాయ సంపద పన్ను రాజ్యాంగ విరుద్ధంకాదు

లోక్ సభలో రూలింగ్

న్యూఢిల్లీ, మార్చి 6

వ్యవసాయ సంపదపై పన్ను విధించడం రాజ్యాంగ విరుద్ధమని స్వతంత్రపార్టీ సభ్యుడు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డరును, 1969-70 కేంద్ర బడ్జెటుపై వచ్చిన కొన్ని పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లపై నేడు లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె ఖాడిల్కార్ రూలింగ్ యిచ్చారు.

బడ్జెట్ ప్రతిపాదనల అనంతరం ఫైనాన్స్ బిల్లుపై జరిగే చర్చ సందర్భంగా ఈ సమస్యలను లేవనెత్తవచ్చునని డిప్యూటీ స్పీకర్ తెలిపారు.

వ్యవసాయ ఆస్తులకు సంపదపన్నును వర్తింపజేసే బడ్జెట్ ప్రతిపాదనలను కొందరు ప్రతిపక్ష సభ్యులే కాక కొంగ్రెసు సభ్యులు కూడా విమర్శించారు.

ఈ సందర్భంగాజరిగిన గొడవమూలంగా బడ్జెటుపై జరుగవలసిన సాధారణ చర్చకు అరగంటసేపు అంతరాయం కల్గింది.

బడ్జెటుపై సాధారణచర్చ ప్రారంభం కాకముందే ఈ ప్రతిపాదనల ఉపసంహరణను శ్రీ మూర్తీకి అవకాశ మివ్వాలని స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

ఎరువులపై కొత్త పన్నులు వేయడంతో రాజ్యాంగ పరమైన అత్యవసరాలను లేవనెత్తుతూ బడ్జెటు రిహర్సాలు ముందుగానే జరుపబడ్డందువల్ల బొంబాయిలోని కొంతమంది వ్యాపారస్తులు పందాలను బాగా విల్వచేసి లాభపడ్డారని శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి) అన్నారు.

బడ్జెటు ప్రసంగంలో తెలిపిన మాదిరిగా వ్యవసాయ సంపదపన్ను ప్రతిపాదనలు అనంతరం ఫైనాన్స్ బిల్లుపై జరిగే చర్చ సందర్భంగా ఈ సమస్యలను లేవనెత్తవచ్చునని డిప్యూటీ స్పీకర్ తెలిపారు.

వ్యవసాయ ఆస్తులకు సంపదపన్నును వర్తింపజేసే బడ్జెట్ ప్రతిపాదనలను కొందరు ప్రతిపక్ష సభ్యులే కాక కొంగ్రెసు సభ్యులు కూడా విమర్శించారు.

ఈ సందర్భంగాజరిగిన గొడవమూలంగా బడ్జెటుపై జరుగవలసిన సాధారణ చర్చకు అరగంటసేపు అంతరాయం కల్గింది.

బడ్జెటుపై సాధారణచర్చ ప్రారంభం కాకముందే ఈ ప్రతిపాదనల ఉపసంహరణను శ్రీ మూర్తీకి అవకాశ మివ్వాలని స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

ఎరువులపై కొత్త పన్నులు వేయడంతో రాజ్యాంగ పరమైన అత్యవసరాలను లేవనెత్తుతూ బడ్జెటు రిహర్సాలు ముందుగానే జరుపబడ్డందువల్ల బొంబాయిలోని కొంతమంది వ్యాపారస్తులు పందాలను బాగా విల్వచేసి లాభపడ్డారని శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి) అన్నారు.

బడ్జెటు ప్రసంగంలో తెలిపిన మాదిరిగా వ్యవసాయ సంపదపన్ను ప్రతిపాదనలు పూర్తయినవి స్వతంత్ర, జనసంఘ్, డి. ఎం. కె: ఎస్. ఎస్. పి. సభ్యులు అన్నారు.

వ్యవసాయ సంపదపై పన్ను ప్రతిపాదనలను శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ (ఎ. ఎస్. పి.), శ్రీమతి సుచేతా కృపలాని బలపరిచారు.

పన్ను ఎగవేయాలనే ఉద్దేశంతో దొంగ దబ్బును వ్యవసాయంపై పెట్టుబడిపెట్టినవారు ఈ ప్రతిపాదనల వల్ల యిక తప్పించుకోలేరని వారు అభిప్రాయపడ్డారు.

ట్రాన్సిస్టర్‌ను వెంటనే రు. 10/— ల తాళాలు మీద పొందండి

మరింత మెరుగైన మరియు కొత్త బ్యాచ్ మాడెల్ స్వరం చే ఇష్టపడే "కుల్ కాలర్". 3 బాండ్లు, స్థిరమైన ఆకర్షణీయమైన అద్భుతమైన నైట్‌లాంప్, ప్రతి రామ్‌ముకు, పిలిచి పంపవచ్చును. కాయండి:

WRITE YOUR LETTER TODAY

ALLWORLD AGENCY KALYANPURA DELHI-6

EDUCATIONAL

ACCOUNT TEST ANDHRA PRADESH for Executive Officers, Subordinate Officers - Parts: I, II; P.W.D; Head-Masters&Deputy Inspectors' Test & Zilla Parishad Tests. Postal Tuition offered. Previous years Questions / Answers & Summaries also available for above Tests. Prospectus Free. Apply to: ACCOUNT TEST INSTITUTE 12/1-B Police Commissioner's Office Road, Egmore, MADRAS - 8.

నాగా ప్రభుత్వ పటిష్టత

గవర్నర్ ప్రసంగం

కోహిమా, మార్చి 6

నాగాలాండ్ ప్రభుత్వం ఎలాంటి ఒత్తిళ్ళకు లొంగదోదని నాగాలాండ్ గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ నేడు ప్రకటించారు. అయితే చిన్నాభిన్నమైపోయిన శక్తులు శాంతి, సహకారాన్ని కాంక్షించుకుంటే తిరిగి ఆహ్వానించడానికి ఇష్టపడుతుందని గవర్నరు చెప్పారు.

తాను పట్టిన పట్టుమీదే ఎవరూ వుండరు అయితే నాగా ప్రజల ఐక్యతను, సమగ్రతను దేశ సౌభ్రాతృత్వాన్ని భద్రపరచేయాలని కోరే శక్తులకు స్థానంలేదని ఆయన ఉద్ఘాటించారు.

ఆయుధాలు, మందు సామాగ్రి చైనా నుంచి దిగుమతి అవుతున్నాయనే సంగతి కోహిమా రేపుకుందిగాని భయాన్ని కల్గిందంలేదు. రాష్ట్ర శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం ప్రజలతో సన్నిహితంగా సహకరిస్తూ ఎరిపాలన చేయడం సంతృప్తి కల్గిస్తున్నదని గవర్నర్ చెప్పారు.

శాంతిభద్రతల పరిరక్షణకోసం రాష్ట్రాన్ని 68 విభాగాలు చేశామని ఆయన చెప్పారు.

మనం కోరిన కేంద్ర పోలీసు బలగాలు, రాష్ట్ర సాయుధ దళాలు సెగడంతో రాష్ట్ర పరిరక్షణలో ఎలాంటి భయం లేదని ఆయన చెప్పారు. రాష్ట్ర శాసన సభలో తొలిసారిగా మాట్లాడుతూ పై విషయాలు చెప్పారు.

తేయాకుధర తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రపంచంలో తేయాకు ఉత్పత్తి అధికమైన దువల్లనే ప్రపంచ మార్కెట్టులో భారత తేయాకుధరు పడిపోయిందని నేడు రాజ్యసభలో విదేశ వాణిజ్యశాఖమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ అన్నారు.

ఇంకా లండన్‌లో తేయాకు మార్కెట్టును కంట్రోలు చేస్తున్న కొందరి దుర్యోధనులూ కూడా ధరలు పడిపోయాయని ఆయన చెప్పారు.

తేయాకు పరిశ్రమలో సంక్షోభం ఏర్పడిందనే విషయాన్ని మంత్రిరహస్యరిస్తూ కొన్ని యిబ్బందులను మాత్రం ఎదుర్కొంటున్నదని. వాని నివారణకు అవసరమైన సాధ్యమైన చర్యలు తీసుకుంటున్నామని శ్రీ భగత్, శ్రీ చిత్తబాసుకు సమాధానం చెప్పారు.

కాంగ్రెసు సభ్యుల భిన్నాభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 6

ఎరువులు, పంపుసెట్లు, వ్యవసాయసంపదపై పన్నులు విధించటంపట్ల కాంగ్రెసుపార్టీ సమావేశంలో సభ్యులు భిన్నాభిప్రాయాలను వెల్లడించారు.

పందదార, నాణ్యతగల బట్టలపైపన్నులు విధించాలని ఉపన్యాసాని శ్రీ మురార్జీదేశాయ్ తీసుకున్న నిర్ణయాన్ని సభ్యులు విమర్శించారు. జాబ్ జాబ్ పరిశ్రమలకు సహాయం చేయటంపట్ల సభ్యులు అభినందించారు.

వచ్చే సంవత్సరం బడ్జెటులో విధించిన ప్రత్యక్ష, పరోక్ష పన్నులవలన అదనపు భారాలతో సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజల జీవనవ్యయం మరింత పెరుగుతుందని సభ్యులు గట్టిగా వాదించారు.

వ్యవసాయ ఆదాయంపై పన్నుకు సంబంధించి, సభ్యులు శ్రీ మొరార్జీ దేశాయ్‌ని అభినందించారు. రాష్ట్రాలు వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించేందుకు జంకినప్పటికీ శ్రీ మొరార్జీ మంచి విధానాన్ని అనుసరించటం జరిగిందని వారు పేర్కొన్నారు.

వ్యవసాయ ఆస్తులు, ఎరువులు, పంపుసెట్లపై పన్ను విధించటాన్ని మొదట శ్రీ కర్మ వ్యతిరేకించారు.

కోళ్ళమేత ప్లాంటుకు ప్రారంభోత్సవం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మార్చి 6

10 వేల రూపాయల వ్యయంతో విజయవాడ ముత్యాలంపాడులో నిర్మించిన కోళ్ళ మేత ఉత్పత్తి ప్లాంటుకు కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. శాస్త్రి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఆ సందర్భంగా జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ కోళ్ళ పెంపకసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. పి. ప్రసాద్ అధ్యక్షత వహించారు.

సభలో డాక్టర్ రామారావు (మార్కెటింగ్ అధికారి) ప్రసంగిస్తూ, యీ ప్రాంతంలో 55 మంది కోళ్ళ పెంపకందార్లు దాదాపు 25 వేల కోళ్ళను పెంచుతున్నారనీ, 15 వేల లేయర్సు వున్నాయనీ అన్నారు.

విజయవాడ కేంద్రం తన కోళ్ళకు అవసరమయిన చూపుమేగాక రోజూ సరాసరి 5 వేల కోడిగుడ్లను కొనడం అమ్మడం చేస్తున్నదని వివరించారు.

ఈ కోళ్ళ పెంపకంలో మేత ప్రధాన సమస్యనీ, మొత్తం ఖర్చులో 60 నుండి 65 శాతం మేతకు ఖర్చు అవుతుందనీ అన్నారు.

కోడిగుడ్లు, మాంసం ద్వారానే పెంపకందారు ఆదాయం రాబట్టుకోవా అన్నారు.

మేతను కలపటంవలా క్లిష్టమైన విషయమనీ, పెంపకందార్ల సౌకర్యం నిమిత్తమే ఇప్పుడు మేత తయారీ ప్లాంటును ఏర్పరచామని ఆయన అన్నారు.

గుడ్లపాడు ఫ్యాక్టరీ

రాష్ట్రంలో ఏకో కేంద్రంలో గుడ్లపాడు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయమై తీవ్రంగా ఆలోచించాలని, దాని మూలంగా గుడ్లు ఇచ్చే లభ్యమవటమేకాక అని ఎక్కువ కాలం నిలవ ఉండేటట్లు చేయవచ్చునని ఆయన చెప్పారు. విజయవాడలో 2 లక్షల జనాభాఉండగా రోజుకు 2 నుండి 3 వేల గుడ్లు మాత్రమే భర్తీకున్నాయనీ నాటు రకం కోళ్ళ గుడ్లు ప్రశస్తమైనవని ఆ విషయం శాస్త్రీయంగా రుజువు కాకపోయినా ప్రజలు భావించడంవల్ల ఇవి అమరుతున్నదనీ ఆయన అన్నారు.

కలెక్టర్ శ్రీ శాస్త్రి మాట్లాడుతూ, పంజాబ్‌లో వలె యువకులు, విద్యార్థులు ముందుకువచ్చి కోళ్ళ పెంపకాన్ని అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు కోళ్ళ పెంపకందార్ల సమస్యలనుగురించి వివరిస్తూ గత 3 నెలలుగా గుడ్లు అమ్మగా వచ్చినధరనాన్ని పెంపకందార్లకు చెల్లింపలేదని చెప్పారు. పంచాయితీబోర్డులు గుడ్లనుఅమ్మి డబ్బును వెల్డింగ్ షాపుల విద్యుత్ రేట్లు తగ్గే సూచన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 7

ఇటీవల అయిదునెలలుగా వెల్డింగ్‌ట్రాన్స్‌ఫార్మర్ల తదితర వాడకం ద్వారా నుండి అదనంగా వసూలు చేస్తున్న విద్యుత్ రేట్లను తగ్గించే విషయమై ఒక నిర్ణయం త్వరలో కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ శాస్త్రి విన్న ఇక్కడ సూచన ప్రాయంగా తెలియపరిచారు.

వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు తదితర విద్యుత్ వాడకం పూర్వంనుండే టారిఫ్ నంబరు 3లో ఉండేవి. అయితే దాదాపు అయిదు నెలల క్రితం వినాపేతర విద్యుత్ వాడకం ద్వారా పై చార్జీల విషయమై కొత్త వివరాన్ని ప్రవేశపెట్టడంతో వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్ల విషయోగదారులు తాము వాడకం చేసిన దానికి దాదాపు నాలుగు రెట్లు హెచ్చు విద్యుత్ సర్వీసు చార్జీలు చెల్లించాల్సి వచ్చింది.

దానిపై వారు ఆందోళన చేయటం జరిగింది. కోర్టులో దావా వేయటంకూడా జరిగింది. ఇప్పుడు ఈ వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్ల వాడకం తదితరాలను టారిఫ్ నంబరులోకి మార్చటానికి విద్యుత్‌బోర్డు దాదాపు అమోదించి నట్లైనని తెలియ వచ్చింది, అందువల్ల వారి విద్యుత్ వాడకం చార్జీలు పూర్వం కన్నా హెచ్చే అయినప్పటికీ ఇంత హెచ్చు కాకుండా చాలా మట్టుకు తగ్గుతాయని తెలుస్తున్నది.

(ఫెయిరోవేసినా కూడా ఆ డబ్బు పెంపకందార్లకు చేరలేదని అన్నారు.

పెంపకందార్లలో హెచ్చుమంది పేద మధ్యతరగతులకు చెందినవారిని, వారు ఆర్థిక ఇబ్బందుల్ని తట్టుకోటం కష్టమనీ వివరించారు.

శ్రీ కాట్రగడ్డ భూనీశంకరరావు మాట్లాడుతూ, పశువుల, కోళ్ళ పెంపకందార్లకు మెలానిన్ సకాలంలో సరఫరా చేయటంలేదని అందువల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

ఈ ప్లాంటులో రోజూ 7 నుండి 8 టన్నుల కోళ్ళమేత తయారౌతుంది ప్లాంటులో ఉన్న యంత్రాలలో ఒకటి పేరుకొనగ తదితరాలను ముక్కలు చేస్తుంది రెండవది మేతకై అవసరమైన పెక్కు పదార్థాలను మేళగాకలుపుతుంది.

త్వరలో 30 నుండి 40 వేల గ్రుడ్లను ఉంచటానికి వీలైన ఎయిర్ కండిషన్ గదిని యీ కేంద్రంలో ఏర్పరచబోతున్నామని అధికారులు తెలియపరిచారు.

గుంటూరులో నీటికొరత

ఛైర్మన్‌కు శ్రీ నాగయ్య సూచన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మార్చి 7

గుంటూరులో ఈ మధ్య తరచుగా నీటి కుళాయిలు బంద్ అయి నీటి కొరతను ప్రజలు కటకటలాడి పోతున్నదున. నీటి ఎద్దడి నివారణార్థం నివారించుటకుగాను మున్సిపల్ ఛైర్మన్ వెంటనే 200 హార్స్‌పవర్ మోటారును మరొక దానిని కొనాలని హెచ్చరిస్తూ, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కనకవర్తి నాగయ్య ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

గుంటూరు పట్టణంలో నీటి సమస్య రోజురోజుకు ఉధృతరూపం దాలుస్తున్నది. ఇప్పటికే అనేక ప్రాంతాలలో ప్రజలు నీటి కొరకు కటకటలాడుతున్నారు పబ్లిక్ కుళాయి వద్ద ఘర్షణలు రేగుతున్నాయి; ఇంటి కనెక్షన్లకు కూడా నీటి సరఫరా నామమాత్రంగా జరుగుతున్నది. అనేక పేటల్లో నీటికి వుండాల్సిన వత్తిడి లేనందున ప్రజలు పబ్లిక్ కుళాయిలను, ఇంటి కుళాయిలను దూమి మట్టానికి గొట్టాలను కోసి, గుంటలు తవ్వుకొని, నీళ్ళుపట్టుకుంటున్నారు. దీనికితోడు పుర్ర దావులు ఈ సంవత్సరం వట్టిపోయినవి.

దీ నంతటికీ ప్రధాన కారణం గుంటూరు పట్టణానికి ఒక్క సంగం జాగర్లమూడి నుంచే రోజుకు 40 లక్షల గాలన్ల నీరు రావలసి వుండగా గ్రామాలకు పరిశ్రమలకు పోను 26, రేపు 27 లక్షల గాలన్ల నీరు మాత్రమే సరఫరా అవుతున్నది

ప్రస్తుతం నిముషానికి 3 వేల గాలన్లు పంపు కావలసి వుండగా 26 వందల గాలన్లు మాత్రమే పంపవుతున్నదని అధికార్లు పూటకో జవాబు అందరాలు చేస్తున్నారు. కాని నిజానికి అంతకూడా రావటంలేదు.

జాగర్లమూడినుంచి 2 వందల హెచ్. పి. మోటార్లు రెండు ఒకదాని తర్వాతమరొకటి 24 గంటలూ నీటిని పంపు చేస్తుండేవి కాని, మాసం రోజులకు పైబడి ఒక మోటారు చెడిపోయి మరమ్మత్తులో వున్నది. అనగా ప్రస్తుతంవున్న రెండవ మోటారు 12 గంటలు పనిచేయాల్సివుండగా 21 గంటలు పనిచేస్తున్నదని అధికార్లు చెబుతున్నారు, అనగా అర్థం మోటారుకు మూడు గంటలు విశ్రాంతి దొరుకుతున్నది. మూడు గంటల విశ్రాంతి అనగా అయిదులక్షల గాలన్ల నీరు తగ్గిపోతున్నది.

ఇంతేగాక ఒకే మోటారు ఎక్కువ గంటలు పని చేయటవలన పూర్తిగా మూలపడే ప్రమాదంకూడ వున్నది. ఈ మోటారు కూడా చెడిపోతే పట్టణంలోని 2 లక్షల 50 వేల మంది ప్రజలూ భయంకరమైన నీటికరువు వాతపడతారు. 4 వ తేదీ సాయంత్రంవున్న ఈ ఒక్క మోటారుకూడ చెడిపోయి 12 గంటలపాటు నీటివంపింగ్ పూర్తిగా ఆగిపోయింది. ఫలితంగా 5 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకూ పట్టణ ప్రజలకు నీళ్ళులేవు.

కనుక మున్సిపల్ ఛైర్మన్ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇన్‌యాక్టివేషన్ (కౌన్సిల్ ఆమోదానికి లోబడి) అర్థరు ఇచ్చివున్న రెండు మోటార్లలో ఒకటి చెడిపోయినప్పుడు దాని స్థానే ఉపయోగించుటకు వీలుగా మరొక క్రొత్త 200 హెచ్. పి. మోటారును కొనాలని హెచ్చరిస్తున్నాను."

భీమవరం సమీపంలో అగ్ని ప్రమాదం

25 ఇళ్ళుదగ్ధం: రు. 20 వేల అస్తినష్టం

భీమవరం, మార్చి 7

భీమవరం తాలూకా యండగండి గ్రామంలో నిన్న సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో 25ఇళ్ళు దగ్ధమయ్యాయి. ఇవికాక 5 హోటళ్ళు, ఒక పొగాకు దుకాణం, ఒక లాండ్రీషాపు కూడా కాలిపోయాయి.

మొత్తం అస్తినష్టం 20 వేలు వుంటుందని అంచనా.

కాఫీహోటల్‌లో మంటకున్నఒక పొయ్యి నుంచి అగ్నిజ్వాలలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

వార్త తెలియడంతోనే భీమవరం నుండి ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఆంజనేయులు తమ సిబ్బందితోవచ్చి మంటలను సకాలంలో అదుపులోకి తెచ్చారు.

శ్రీ రంగాచార్యులు కుటుంబానికి సాయం

మచిలీపట్నం, మార్చి 6

శ్రీ రంగాచార్యుల కుటుంబానికి కసుమోలు సమీపంలో ఐదు ఎకరాల భూమిని సాలీనా కౌలు పద్ధతిపై గన్నవరం తహశీల్‌దారు కేటాయించారు.

ఇటీ ఆ తెలంగాణా ఆందోళన సందర్భంగా నల్గొండలో శ్రీ రంగాచార్యులు నజీవ దహనం గావింపబడ్డ విషయం పాఠకులకు విదితమే.

విరాళాల ద్వారా సేకరించిన రు.5 వేలను ఆయన కుటుంబానికి గన్నవరం పంచాయితీ సమితి అధ్యక్షులు డాక్టరు సి. ఎల్. రాయుడు అంద జేశారు.

హనుమాన్‌జంక్షన్‌వద్ద అట్టబోర్డు ఫ్యాక్టరీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 7

ఇంతకు పూర్వం కైకలూరు వద్ద నిర్మించదలచిన అట్టబోర్డు ఫ్యాక్టరీని వివిధ కారణాలచే ఇవుడు హనుమాన్ జంక్షన్ వద్ద నిర్మించదలచారని జిల్లా కలెక్టర్ నిన్న తెలిపారు.

కంకిపాడు, ఇబ్రహీంపట్నం, హనుమాన్ జంక్షన్‌లలో 3 దక్కెర ఫ్యాక్టరీలు మరో 3 ఇండసారి దక్కెర ఫ్యాక్టరీలు నిర్మించదలచినట్లు తెలియవచ్చింది.

విండెల్

ఎలక్ట్రిక్ మోటార్లు

మోనోబ్లాకు పంపు సెట్లు

విండెల్ ఇండస్ట్రీస్

38, కావస్‌జీ పటేల్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి-1.

ఏజెంట్లు:-

1) ఫోనిక్స్ సిండికేట్, కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ-1.

2) సోవిసుగో (ఇండియా) ఇండస్ట్రీస్ కాకినాడ-2.

హింసాత్మక విప్లవానికి మార్గంవేసే బడ్జెట్

మురార్జీ పన్నుల ప్రతిపాదనలపై లోక్ సభలో ద్వివేది విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 7

విరుద్యోగులైన విద్యావంతులకు వుద్యోగవసతిగాని, ప్రాంతీయ అసమానతలు తొలగించక పోవడంవల్ల అసంతృప్తి బ్రద్దలయ్యే పరిస్థితిని నిర్మించడానికి ప్రభుత్వమే తన బడ్జెట్టులో మార్గాన్ని సుగమం చేసిందని బడ్జెట్ పై చర్చలో నిన్న పార్లమెంటు సి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎన్. ఎన్. ద్వివేదీ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

అభివృద్ధి పథకాల క్రింద నిధులు కేటాయించడని రాష్ట్రాలలో ఒరిస్సా, బీహార్, మధ్య ప్రదేశ్, అస్సాం లున్నాయి ఆర్థిక సహాయం లోటు వల్ల అని పార్లమెంటరీగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆర్థిక రంగాన్ని పటిష్టం చేయడంలో ప్రభుత్వం విఫలమైందన దానికి ఆసమర్థ యాజమాన్యం, తప్పుడు ప్రణాళికలే కారణమని శ్రీ ద్వివేది విమర్శించారు.

క్రింది, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం పెరిగిందని ఆయన అన్నారు.

ఎరువులపై, పంపుసెట్లపై పన్నులు వేయడాన్ని ఆయన వ్యతిరేకిస్తూ అవధ కాలను తయారు చేసిన వారికి బుద్ధి లేదని గ్రామీణప్రజల జీవితాలలో పుంటాయో వూహించలేక పోయారని ఆయన చెప్పారు.

3 శాతం రాబడి ఎలాంటి పురోగతిని చూపెట్టదు. ఈ బడ్జెట్టులో కించిత్తు గౌరవప్రదమైన ప్రణాళికాలక్ష్యాలున్నట్టు కనబడడం లేదని ఆయన విమర్శించారు. ఆర్థిక దిగ్బంధనవల్ల రాజకీయ అస్థిరతపెరుగుతుంది శివసేన వంటి సంఘ వ్యతిరేకశక్తులు పుంజుకుంటున్నాయి. అభివృద్ధి చెందిన, చెందని రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందని దీనికంతకు కేంద్ర ప్రభుత్వ అసమర్థతే కారణం అని ఆయన విమర్శించారు.

ప్రజలపై పెత్తనాన్ని సాగిస్తూ ఆర్థిక వనరులను దుర్వినియోగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తున్నది. ఇది సహించరాని విషయమని ఆయన అన్నారు.

బొకారోపై మసానీ అక్కసు

బొకారో పరిశ్రమకు నిధుల కేటాయింపు పట్ల శ్రీ మసానీ తీవ్రప్రాతిపదికన వ్యక్తం చేశారు. అయితే తాతా నిర్మించే మిథాపూర్ ఎరువుల కర్మాగారానికి ద్రవ్య సహాయం లేక పోవడాన్ని నిరసించారు. నగరాలలోని, పట్టణాలలోని క్రింది మధ్య తరగతి ప్రజలకు నష్టదాయకమైన బడ్జెట్ ఇదని ఆయన విమర్శించారు.

ఆర్థిక విధానంలో విప్లవాత్మకమైనమార్పులు తీసుకురావడానికి నాల్గవప్రణాళికపై దర్యాప్తు సంఘాన్ని నియమించడానికి కృషిచేయాలని యస్. యస్. పి (కేరళ) శ్రీ కె. చంద్రశేఖరన్ కోరారు. డాక్టర్ హజారీ సిఫార్సులను అమలు జరిపేలాగు చూడాలని శ్రీ చంద్రశేఖరన్ కోరారు.

శ్రీమతి సుచేతాకృపలాని అసంతృప్తి

పందదారపై ఎగుమతిసుంకాన్ని విధించడం శ్రీమతి సుచేతకు అసంతృప్తి కలిగించింది. సారాయికి పందదార కంటే హెచ్చుపన్ను విధించడం సరికాదని ఆమె అన్నారు. రు.15వేల ఆదాయాలకు పైబడిన వారికే ఆదాయపు పన్ను విధించాలిగాని ఆరోపువారికి విధించడం మంచిది కాదని ఆమె అన్నారు. దానివల్ల మధ్యతరగతిప్రజలు దెబ్బతింటారు.

తపాలాశాఖ లోటుపాట్లు సరిచేసినట్లయితే పోస్టల్ టెలిగ్రాఫ్ రేట్లు పెంచవలసిన పనే ఉండేదికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం బడ్జెటు చేసేటప్పుడు చాలా జాగ్రత్త పడాలని ఆమె గట్టిగా కోరారు.

హుగ్లీ జిల్లాలో 4 గురి మరణం

హోలీ సందర్భంగా

కలకత్తా, మార్చి 5

హుగ్లీ జిల్లాలోని, చెలెసీపార, దినెహాల్ పుంగ, గొండల్‌పర మొదలగు ప్రాంతాలలో కొందరు గృహదహనాలు, బాంబ్ పేలుడు పాల్పడటంలో 4 గురు మరణించారు. వీరిలో యిద్దరు అక్కడికక్కడే మరణించారు. మరి యిద్దరు ఆసుపత్రులలో మరణించారు. రంగునీళ్ళు చల్లుటనే సందర్భంగా వచ్చిన కొట్లాటలో 25 మంది గాయపడ్డారు. గుంపును చెదర గొట్టటకు పోలీసులు భాష్పవాయువు వుపయోగించారు. 70మందిని అరెస్టుచేశారు. ఆ ప్రాంతాలలో 24 గంటలు కర్ఫ్యూ విధించారు. బండెల్ థర్మల్ పవర్‌స్టేషన్ ప్రాంతములో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మందికి కాలిన గాయాలైనవి. 5 గురు ఇంజనీర్ల ప్రమేయంవల్ల మంటలు ఆరిపోయాయి. ట్రాన్సఫార్మర్‌లోని పర్క్యులేట్‌వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది.

తిరువూరు ప్రాంతంలో గొట్టపు బావులు

ప్రభుత్వ నిర్ణయం

విజయవాడ, మార్చి 6

తిరువూరు, తదితర ప్రాంతాలలో నీటి ఎద్దడి విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందనీ, ఆ ప్రాంతంలో ప్రతి పంచాయితీలోను ఒక్కొక్క గొట్టపు బావి తవ్వేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనీ జిల్లా కలెక్టర్ శ్రీ శాస్త్రి నేడు తెలిపారు. ఆ ప్రాంతంలో ఇప్పుడు ఒకరిగ్ ఉందనీ ఈ తవ్వకాలకు 8 లేక 9 వేల రూపాయలు ఖర్చౌతుందనీ అన్నారు.

జిల్లాలో మంచినీటి సరఫరాకుగాను ప్రభుత్వం 2 లక్షల రూపాయలు కేటాయించిందని చెప్పారు. విజయవాడ పట్టణంలో పూర్తిగా వన్‌వేట్రాఫికను ఏర్పరచే ప్రతిపాదన ఉందని శ్రీ శాస్త్రి తెలిపారు.

విజయవాడ 4వ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయం మార్పు

విజయవాడ, మార్చి 6

విజయవాడ నల్గవటౌన్ పోలీసుస్టేషన్ కార్యాలయాన్ని సూర్యారావుపేటలో నిటీచెక్కిళ్ళకాలేజి రోడ్‌లో కడిపేపైపు ఇంట్లోకి మార్చారు.

ఈ కొత్త భవనంలో స్టేషన్‌కు టౌన్ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి నేడు ప్రారంభోత్సవం జరిపారు. విజయవాడలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్. ఐ. లు ఇతర ప్రధాన ఉద్యోగులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. (వి. వి.)

ప్రొడక్టివిటీ కౌన్సిల్ అధ్వర్యాన గోష్ఠి

విజయవాడ, మార్చి 6

"సమర్థవంతమైన యాజమాన్యం" అనే విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ విజయవాడశాఖ ఏర్పరచిన సదస్సును జిల్లా కలెక్టర్ శ్రీ పి. యస్. శాస్త్రి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ దేశాలలో ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ సమర్థవంతంగా నెరవేర్చేందుకు నైపుణ్యం కల్గివున్నవర్యలను వివరించారు.

ఆంధ్ర నైట్రోజన్ కంపెనీ డైరెక్టర్ శ్రీ అస్. డి. ఎల్. నరసింహమూర్తి, (ఇండియన్ విజయవాడ సెంట్రల్ బ్యాంక్ అప్ ఇండియా ఛీఫ్‌ఎకౌంటెంటు), శ్రీ సి. వి. శర్మలు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ సూర్యనారాయణ ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

SOVIET TEXT BOOKS

SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them prescribed or Recommended by the INDO - SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp	550	10-80
The Structure of Atoms and Molecules	Kondratyev		544	5-40
Hand book of Elementary Physics	Koshkin		211	4-25
Controduction to Physics	Kitaigorodsky		719	9-60
Theory of Elasticity	Filonenko-Borodich		378	7-20
Quantitative Analysis	Alexeyev		491	8-40
Organic Chemistry	Pavtov and Terentyev		592	3-40
Text book of General Chemistry	Nekrasov		480	7-20
Higher Mathematics	I. Suvorov		310	7-20
Problems in Mathematical Analysis	Demidovich		400	7-20
General Geology	Lange		300	5-40
Reclemative Social Science	Plyusnin		393	7-20
General Metallurgy	N. Sevryukov & others		545	7-00
Metallurgist's Hand book	A. Group of authors		224	6-50
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov		460	7-20
Power Stations and Sub-stations	L. Biptidanov & V. Taracev		462	7-20
Mine Electrician	Y. Mikheyev & Fodbizovich		465	7-20
Materials for Eletrics Engineering	B. M. Tarayer		200	4-50
Electric Slag Welding	B. Paton		365	7-20
Heat Treatement of Metals	B. Zakharov		311	7-20
Heat Treatement	Kamenichny		275	3-60
Production of Ferro-Alloys	Piss		283	6-80
Open Hearth Practice	Bornatsky		341	7-20
Gas Welding & Cutting	Glizamenenko		430	7-20
Materials Handling Equipment	Rudenko		335	7-20
Building Construction Drawing	P. Sarasukov		302	6-00
Conveyers and Relate d Equipment	V. Dyachkov & V. Spivakovs